





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 237 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 4 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 237 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 4 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




## చిచ్చు బుడ్డి తుస్సుమంది

### ప్రధాని మోడీపై షర్మిల సెటైర్లు

- మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు
- మోదీ అమరావతికి మట్టి, సున్నమే ఇచ్చారన్న ఏపీసీసీ చీఫ్
- విభజన హామీలపై ప్రధాని స్పష్టత ఇవ్వలేదని అసంతృప్తి
- కేంద్రం నిధులు తేలేని చంద్రబాబు ప్రజలపై అప్పుల భారం మోపుతున్నారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే అయినప్పటికీ, ప్రధాని మోదీ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె ఆరోపించారు.“మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాలు కల్పన కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందే. విభజన చట్టంలో కేంద్రం విధులేంటో ఇంత స్పష్టంగా పేర్కొంటే.. మరి ప్రధాని మోదీ గారు మనకు ఇస్తున్నది ఏమిటి? ఆనాడు 2015లో మట్టి కొట్టారు. సున్నం కొట్టి వెళ్ళారు. 10 ఏళ్ల క్రితం ఏం చెప్పి ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారో.. నేడు అవే అబద్ధాలను అందంగా

వివరాలు 2లో..

# చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

- మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?: జగన్
- రైతుల కష్టాలు పట్టవా? అంటూ ప్రభుత్వంపై జగన్ ఫైర్
- ప్రభుత్వం మార్కెట్లో జోక్యం చేసుకోవడం లేదని విమర్శ
- మిర్చి కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రభుత్వం వారి గోడును పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు. “చంద్రబాబు గారూ కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపో వడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? చంద్రబాబు గారూ... మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా? ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి

వివరాలు 2లో..

## ప్రధాని మోదీతో ఒమర్ అబ్దుల్లా భేటీ

- ప్రధాని మోదీతో అరగంట పాటు ఒమర్ అబ్దుల్లా భేటీ
- శనివారం ఢిల్లీలోని ప్రధాని నివాసంలో సమావేశం
- పహల్గామ్ ఉగ్రదాడి సహా పలు అంశాలపై సంప్రదింపులు



**పెన్ పవర్ డెస్క్:**జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

## అసలు నిర్మాణమే జరగని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటి?



- కూటమి ప్రభుత్వంపై శైలజానాథ్ ఫైర్
- అప్పులన్నీ తెచ్చి అమరావతికే ఖర్చు చేస్తున్నారని విమర్శలు
- తద్వారా ప్రాంతీయ అసమానతలు పెంచుతున్నారని వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటే కేవలం అమరా వతి మాత్రమే కాదని, తరతరాలుగా వెనుక బాటుకు గురైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వైసీపీ నేత సాకే శైలజానాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను కేవలం అమ రావతి నిర్మాణానికే ధారపోయడం ద్వారా ప్రాంతీయ అసమానతలను మరింత పెం చుతు న్నారని ఆయన మండిపడ్డారు. అసలు నిర్మాణమే జరుపుకోని

వివరాలు 2లో..

ఒక్కసారిగా మారిన వాతావరణం..

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- చర్లపల్లి, ఉప్పల్, కుషాయిగూడ ప్రాంతాల్లో వర్షం
- ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం



**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మధ్యాహ్నం వరకు ఉండ తీవ్రంగా ఉండగా... సాయంత్రానికి చల్లబడింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో

వివరాలు 2లో..

## అంతరిక్షంలో భారత ఉపగ్రహాల ‘డాగ్ ఫైట్’... ఇస్రో మరో ఘనత

- భూమికి 500 కి.మీ. ఎత్తులో ఇస్రో ‘స్పేస్ డాగ్‌ఫైట్’ ప్రయోగం
- రెండు ఉపగ్రహాల మధ్య అత్యంత సమీప విన్యాసాలు
- ఇప్పటికే రెండుసార్లు విజయవంతంగా డాకింగ్, అన్‌డాకింగ్ పూర్తి
- ఉపగ్రహాల మధ్య విద్యుత్ బదిలీ ప్రదర్శన సఫలం
- చైనా తర్వాత భారత్ ఈ తరహా సామర్థ్య ప్రదర్శన



వివరాలు 2లో..

## పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు.. నివేదిక ఉంది

- ఉగ్రదాడి గురించి పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందన్న పాల్
- ఎవరు దాడి చేశారు, ఎందుకు చేశారో నివేదికలో ఉందని వ్యాఖ్య
- ఈ దాడి ఎవరి కొరకు చేశారో కూడా ఉందన్న పాల్

**పెన్ పవర్ డెస్క్:**పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందని అన్నారు. పహల్గామ్‌లో దాడులు ఎవరు చేశారు, ఎందుకు చేశారు,

వివరాలు 2లో..




## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



**పెన్ పవర్ డెస్క్:** కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పండించిన పంటకు మార్కెట్‌లో ధర తక్కువ ఉన్నా.. ఎక్కువకు కొనుగోలు చేస్తున్నామన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మినుములకు మార్కెట్ ధర రూ.6,300 ఉండగా..

వివరాలు 2లో..

## ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన



**పెన్ పవర్ డెస్క్:** అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారని ఏపీ మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “ సీఎం పనితీరు, దూరదృష్టిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర యువత కలలను అమరావతి నిజం చేస్తుందని ఆయన చెప్పారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ రంగాల్లో అమరావతి అభివృద్ధి చెందాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తోందని చెప్పారు. గత

వివరాలు 2లో..

## రాజధాని పేరుతో చంద్రబాబు భారీ దోపిడీ

- అమరావతి కోసం తాజాగా రూ.52 వేల కోట్ల అప్పులు
- రాజధానిని విధ్వంసం చేస్తున్నది చంద్రబాబే
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం
- గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- విభజన సమయంలో ఆర్థికంగా గాయపడిన రాష్ట్రం మనది
- 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులను నిలువునా దగా చేసిన చంద్రబాబు
- తాజాగా మరో 45 వేల ఎకరాల రైతులను మోసగించే కార్యక్రమం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి రాజధాని పేరుతో చంద్రబా బు భారీ దోపిడీకి తెర తీశారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాల యంలో మీడియాతో మాట్లాడుతూ.. ఒకవైపు సెల్ఫ్ సస్టైన్ అని చెబుతూనే, మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రూ.52 వేల కోట్ల అప్పులు తెచ్చి, చంద్రబాబు రాష్ట్ర ప్రజల స్థితిగతులను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వాస్తవాలను చెబుతుంటే అమరావతికి



వివరాలు 2లో..

## తెలంగాణలో 33 జిల్లాలకు గాను 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళుతున్నాయి

- గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారులు పొడవు రెట్టింపు
- 2,500 కి.మీ నుంచి 5,200 కి.మీకి పెరిగిన జాతీయ రహదారులు
- రహదారుల అనుసంధానానికి మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- హైదరాబాద్-శ్రీశైలం, విజయవాడ మార్గాల విస్తరణకు ప్రణాళికలు



**పెన్ పవర్ డెస్క్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణలో జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2014 నాటికి తెలంగాణలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## రెండేళ్లు కీలకం... కష్టపడకపోతే.. అందరికీ నష్టమేనంటూ రేవంత్ మళ్లీ వార్నింగ్

గాయం ఎక్కడ ఉందో అక్కడే మందు వేయాలి. లేదంటే శరీరం మొత్తం పాకుతుంది. గాయం తగిలిన ప్రాంతం సెప్టిక్ కాకుండా ఇంజక్షన్ కూడా చేయించాలి. లేదంటే ఏకంగా గాయమయిన చేతినే తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది వైద్య పరిభాష అయినప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ కు ఇది అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా.. ఇచ్చిన హామీలను ఎన్ని అమలు చేస్తున్నా.. డ్యామేజీ అయ్యేది ఎమ్మెల్యేల వల్లనే. ఎందుకంటే నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో లేకుండా ఎమ్మెల్యేలు ఉంటే మాత్రం చివరకు ఎన్నికలకు వచ్చే సరికి పార్టీ అధికారంలోకి దూరమయ్యే అవకాశముంది. భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

**కాంగ్రెస్ ను బలోపేతం చేయడంపై...**

అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేయడంపై ఫోకస్ పెట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఒకవైపు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తూనే మరొక వైపు ఎమ్మెల్యేలను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన నియోజకవర్గాల వారీగా సమీక్షలు ప్రారంభించారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తిరగాల్సిందేనని సీఎల్పీ సమావేశంలో గట్టిగా హెచ్చరించిన రేవంత్ రెడ్డి వారు హైదరాబాద్ లో ఉండటాన్ని గుర్తించి వారితో సమావేశమై నియోజకవర్గాల సమస్య గురించి తెలుసుకుంటున్నారు. వాటిని పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. దీనివల్ల ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో తిరగడం ప్రారంభమైతే రెండేళ్లలో పార్టీ పుంజుకునే అవకాశముంటుందని భావిస్తున్నారు.

**సొంత జిల్లా ఎమ్మెల్యేలతో...**

ముందుగా మహబూబ్ నగర్ జిల్లాతోనే ఆయన నియోజకవర్గాల ఎమ్మెల్యేల సమీక్షను ప్రారంభించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును గురించి కూడా కూపీ లాగారు. ఎక్కడెక్కడ తిరిగారు? ఎన్ని సమావేశాలు నిర్వహించారు? అన్నది కూడా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గాల సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారా? లేనిదీ తెలుసుకున్నారు. నియోజకవర్గానికి నిధుల రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చాయని, వాటిని ఏ ఏ పనులకు ఖర్చు చేశారంటూ ఎమ్మెల్యేలను సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**కలుపుకుని వెళ్లడంపై...**

అంతేకాకుండా నియోజకవర్గాల్లో పార్టీలో అందరినీ కలుపుకుని వెళుతున్నారా? లేదా? అన్నది కూడా రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో ఎమ్మెల్యేలను సూటిగానే ప్రశ్నించినట్లు తెలిసింది. అందరినీ కలుపుకుని వెళితేనే మరోసారి విజయం లభిస్తుందని, అలాగే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటే తప్ప ప్రజలు మరోసారి దీవించరని కూడా కాస్త కటువుగానే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పాదయాత్రలు కూడా ఎక్కడకక్కడ నియోజకవర్గాల్లో చేపట్టి సమస్యలను గుర్తించి, ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని కూడా ఆదేశించారు. ఎమ్మెల్యేలకు తాను ఏం కావాలన్నా చేస్తానని, నిధుల విషయంలో ఆలోచన పెట్టుకోవద్దని, తనను నేరుగా కలిసి చెబితే వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ బిల్లులు కూడా క్లియర్ చేస్తామని చెప్పి ఎమ్మెల్యేలు ఇకపై నియోజకవర్గాలకే పరిమితం కావాలని, ఈ రెండేళ్లు కీలకమని రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. వరసగా జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమవుతారని తెలిసింది. సో.. ఎక్కడ వీక్ గా పార్టీ ఉందో గుర్తించి అక్కడ రేవంత్ సెట్ రైట్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లే కనపడుతుంది.

## అసలు నిర్మాణమే జరగని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటి?

- మొదటి పేజీ తరువాయి

అమరావ తికి పునర్ నిర్మాణం ఏంటని ప్రశ్నించారు.

గతంలో గ్రాఫిక్స్‌తో ఊదరగొట్టిన చంద్రబాబు ప్రభుత్వం, ఐదేళ్లలో తాత్కాలిక భవనాలు తప్ప రాజధానిలో ఒక్క శాశ్వత నిర్మాణం చేపట్టలేదని శైలజానాథ్ ఎద్దేవా చేశారు. రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న 34 వేల ఎకరాలను బీడుగా మార్చి, ఇప్పుడు మళ్లీ 44 వేల ఎకరాలు సేకరిస్తామని, రైతులు ఇవ్వకపోతే 'కష్టంగానైనా' తీసుకుంటామని మంత్రి నారాయణ బెదిరించడం దారుణమని అన్నారు. "ఒకపక్క బస్టాండ్ కట్టడానికి డబ్బుల్లేవంటారు.. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే ఉండగా, మళ్లీ అమరావతిలో ఎయిర్‌పోర్ట్ ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు.

"దేశంలో జాతీయ రహదారి కిలోమీటరు నిర్మాణానికి సగటున రూ. 20 కోట్లు ఖర్చవుతుంటే, అమరావతిలో మాత్రం కిలోమీటర్‌కు ఏకంగా రూ. 59 కోట్లు ఎలా ఖర్చవుతుంది? ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతోంది?" అని శైలజానాథ్ నిలదీశారు. ఈ పనులకు టెండర్లు పిలవకుండా, కావాల్సిన వారికి నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టడం వెనుక భారీగా కమీషన్ల బాగోతం నడుస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమని, అందుకే రూ. 1100 కోట్లతో వరద నివారణ పనులు చేపట్టకపోతే రుణాలు ఇవ్వమని బ్యాంకులు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంటే, తెలిసీ ముంపు ప్రాంతంలో రాజధాని కట్టడానికి వేల కోట్లు తగలేస్తున్నారని విమర్శించారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని గాలికొదిలేసి, తెచ్చిన అప్పులన్నీ అమరావతికే ఖర్చు చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. తాము చేసిన ఆరోపణల్లో నిజం లేకపోతే, ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెట్టాలని ఆయన సవాల్ విసిరారు.

# చిచ్చు బుడ్డి తుస్సుమంది

- మొదటి పేజీ తరువాయి

చెప్పి ఘరానా మోసం చేశారు. మళ్ళీ "అభివృద్ధి చేస్తాం, భుజాలు కలుపుతాం" అంటూ బూటకపు మాటలు చెప్పారు. 5 కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుంచి అన్ని చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారు. అన్ని ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంతవరకు ఎందుకు కాలేదు? అమరావతి నిర్మాణానికి ఖర్చయ్యే లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా ప్రకటించారా? రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అని హామీ ఇచ్చారా? కనీసం అమరావతికి చట్టబద్ధత ఇస్తున్నామని చెప్పారా? పోనీ విభజన హామీలపై టైమ్ బాండ్ క్లారిటీ ఇచ్చారా? చంద్రబాబు గారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మోదీని నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోతున్నట్లు తెలుసుకోవాలి. ఏదో ఉద్ధరిస్తారని, కాసులు కురిపిస్తారని నమ్మి ఒకసారి రాత్రి గోతిలో పడ్డ చంద్రబాబు గారు.. మళ్ళీ మోదీని పిలిచి అదే గోతిలో పగలు పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధానికి కావాల్సింది అప్పులు కాదు.. నిధులు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అప్పు పుట్టనిదే జీతాలకు దిక్కులేదని చెప్పే మీరు రాజధాని నిర్మాణానికి ఎవరిని అడిగి రూ.60 వేల కోట్లు అప్పు తెస్తున్నారు? వడ్డీల భారం మోసేదెలా? వరల్డ్ బ్యాంక్, %ూణదీ, ఖఖీఔ%, హడ్కోల దగ్గర రాష్ట్రాన్ని ఎందుకు తాకట్టు పెడుతున్నారు? ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్తి వాటిని అమ్మి రాజధాని ఎలా కడతారు? కేంద్రం మెడలు వంచే దమ్ములేక భావితరాల మీద అప్పు భారం ఎందుకు మోపుతున్నారో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు గారు సమాధానం చెప్పాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## అంతరిక్షంలో భారత ఉపగ్రహాల 'డాగ్ ఫైట్'... ఇస్రో మరో ఘనత

- మొదటి పేజీ తరువాయి

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అంతరిక్షంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. భూమికి సుమారు 500 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తున్న రెండు భారతీయ ఉపగ్రహాల మధ్య అత్యంత క్లిష్టమైన 'స్పేస్ డాగ్‌ఫైట్' తరహా విన్యాసాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. యుద్ధ విమానాలు గగనతలంలో ఒకదానికొకటి దగ్గరగా వచ్చి చేసే విన్యాసాలను పోలి ఉండటంతో దీనికి ఈ పేరు వచ్చింది. ఇటీవల చైనా కూడా ఇలాంటి ప్రయోగాలు చేసిన నేపథ్యంలో, ఇస్రో తాజా ప్రయోగం వ్యూహాత్మకంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

**స్పేడెక్స్ మిషన్ పురోగతి**

ఇస్రో ప్రతిష్టాత్మక స్పేడెక్స్ (స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ – SPADEX) మిషన్‌లో భాగంగా ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. గంటకు 28,800 కి.మీ (బుల్లెట్ కన్నా 10 రెట్లు వేగం) వేగంతో ప్రయాణిస్తున్న 'ఛేజర్', 'టార్గెట్' అనే ఉపగ్రహాలు ఇందులో పాలుపం చుకుంటున్నాయి. ఇస్రో నియంత్రణలో స్వయంప్రతిపత్తితో పనిచేస్తూ, ఇవి ఒకదానికొకటి దగ్గరకు రావడం (రెండెజౌస్), సమీప కార్యకలాపాలను ఇప్పటికే పూర్తి చేశాయి.

**డాకింగ్, విద్యుత్ బదిలీలో విజయం**

ఈ మిషన్‌లో రెండుసార్లు విజయవంతంగా డాకింగ్ (ఉపగ్రహాలను కలపడం), అన్‌డాకింగ్ (విడదీయడం) ప్రక్రియలను పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు ధృవీకరించాయి. ముఖ్యంగా రెండోసారి డాకింగ్ పూర్తిగా స్వయంప్రతిపత్తితో జరిగింది. ఏప్రిల్ 21న ఒక ఉపగ్రహం నుంచి మరో ఉపగ్రహానికి విజయవంతంగా విద్యుత్‌ను బదిలీ చేసి, దాని శక్తితో హీటర్ ఎలిమెంట్‌ను పనిచేయించారు. ఈ ప్రయోగాల తర్వాత కూడా ఉపగ్రహాల్లో దాదాపు 50 శాతం ఇంధనం మిగిలి ఉండటం విశేషం.

**వ్యూహాత్మక ప్రాముఖ్యత**

"అంతరిక్షంలో ఇస్రో ఈ విన్యాసాలతో సరైన సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి నిదర్శనం" అని రిటైర్డ్ బ్రిగేడియర్ అన్షుమన్ నారంగ్ ప్రశంసించారు. చైనా వంటి దేశాలు ఇలాంటి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న వేళ, భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో ముందడుగు వేయడం గమనార్హం.

**భవిష్యత్‌కు పునాది**

స్పేడెక్స్ మిషన్‌తో, అంతరిక్షంలో డాకింగ్ సాంకేతికతను ప్రదర్శించిన నాలుగో దేశంగా (రష్యా, అమెరికా, చైనా తర్వాత) భారత్ నిలిచింది. ఈ విజయం భవిష్యత్ చంద్రయాన్-4, ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రం వంటి కీలక ప్రాజెక్టులకు బలమైన పునాది వేసింది. స్వయంప్రతిపత్తి డాకింగ్, విద్యుత్ బదిలీ విజయవంతం కావడం ఇస్రో సామర్థ్యానికి నిదర్శనం.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

- మొదటి పేజీ తరువాయి

రూ. 7,400 చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని అన్నారు.

కందుల ధర రూ.6,500కు పడిపోయినా.. రూ.7,550 చొప్పున 55 వేల మెట్రిక్ టన్నులు కొన్నామన్నారు. సీసీఐ ద్వారా రూ.1400 కోట్ల విలువైన పత్తిని కొనుగోలు చేసి ఆ రైతులను ఆదుకున్నామని చెప్పారు. పొగాకు బోర్డుతో సంప్రదించి.. 20 కి.మీ మేర రవాణా ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.3 వేల కోట్ల ధర స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన వైకాపా... గతంలో కేవలం రూ.1,525 కోట్లే ఖర్చు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జగన్ ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి నిజానిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

## రాజధాని పేరుతో చంద్రబాబు భారీ దోపిడీ

- మొదటి పేజీ తరువాయి

వైయస్‌ఆర్‌సీపీ వ్యతిరేకమనే బురద మాపై చల్లుతున్నారని అన్నారు. సీఎంగా అయిదేళ్ళలో రాజధానిని తాత్కాలిక భవనాలకే పరిమితం చేసిన చంద్రబాబు ఇప్పుడు అంచనాలు పెంచి, భారీ అవినీతితో జేబులు నింపుకునే కార్యక్రమానికి తెగబడ్డారని ధ్వజమెత్తారు. రాజధానిని విధ్వంసం చేస్తున్నది చంద్రబాబునని అన్నారు.

**ఇంకా ఆయనేమన్నారంటే...**

అమరావతిలో నిన్న చాలా పెద్ద ఈవెంట్‌ను రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. దానికి దేశ ప్రధాని నరేంద్రమోదీతో పాటు రాష్ట్రంలోని కూటమి ప్రముఖులు హాజరయ్యారు. జనాన్ని సమీకరించి బహిరంగసభ నిర్వహించారు. ఆ వేదిక మీద నుంచి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లు అనేక అబద్దాలను మాట్లాడారు. ఆ సభ చూసిన తరువాత అమరావతి అనేది ఒక అంతులేని కథ, దానికి సశేషం ఉండదు అని భావన రాష్ట్ర ప్రజానీకానికి కలిగింది. మొదటి నుంచి రాజధానిని అడ్డం పెట్టుకుని ఎలా జేబులు నింపుకోవాలన్నదే చంద్రబాబు ఆలోచన. నిజంగా రాజధాని నిర్మించే చిత్తశుద్ధి చంద్రబాబుకు లేదు. రాష్ట్ర విభజన తరువాత అనుభవం ఉందని చంద్రబాబుకు ప్రజలు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. రాజధాని లేని రాష్ట్రానికి గొప్ప రాజధానిని, కొత్త నగరాన్నే తీసుకువస్తానంటూ చంద్రబాబు ఊదరగొట్టారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రిగా అమరావతి రాజధాని నిర్మాణంకు రూ.48 వేల కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు ప్రకటించి రూ.41 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. గతంలో అయిదేళ్ల చంద్రబాబు పాలనలో అమరావతి కోసం చేసిన ఖర్చు ఎంతా అని చూస్తే కేవలం రూ.5,587 కోట్లు మాత్రమే. అవికూడా తాత్కాలిక భవనాలే. గడిచిన తెలుగుదేశం ప్రభుత్వంలో అసెంబ్లీ, సచివాలయం, హైకోర్ట్ ఇలా అన్నింటినీ ఖర్చు చేసింది కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే. కృష్ణానది పక్కన మహానగరం నిర్మించాలంటే నిర్మాణ వ్యయం ఎంతవుతుందని అనుకుంటున్నారు. గతంలో నిర్మించిన ఆరు లక్షల చదరపు అడుగల తాత్కాలిక నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ.11 వేల రూపాయలు ఖర్చు చేశారు.

**అమరావతిని విధ్వంసం చేస్తున్నది చంద్రబాబే**

రాష్ట్రం విడిపోయి, ఏళ్ళ తరబడి రాజధాని లేకుండా ఏపీ ఇబ్బందులు పడుతోంది. రాజధానిని నిర్మించుకోవాలి. మరోవైపు ఆర్థిక పరిస్థితి బాగోలేదు. హైదరాబాద్ వంటి నగరాన్ని కోల్పోయాం. పదేళ్ళ పాటు హైదరాబాద్‌లోని మౌలిక సదుపాయాలను వినియోగించుకునేందుకు విభజన చట్టం మనకు వీలు కల్పించింది. 2014-19 చంద్రబాబు ప్రభుత్వానికి రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.2500 కోట్లు ఇచ్చింది. చంద్రబాబు సీఎంగా ఆ అయిదేళ్ళ పాటు ఏం చేశారు? రాజధానినే కాదు, అమరావతి నగరాన్నే నిర్మిస్తానని ప్రగల్భాలు పలికారు. విభజనతో గాయపడి, ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రం అత్యంత ఖరీదైన ఒక నగరాన్ని నిర్మించే స్థాయిలో ఉందా అని ఎంతో పాలనా అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఎందుకు ఆలోచించలేదు? రైతుల నుంచి 33 వేల ఎకరాలను సేకరించే సమయంలో వారికి అద్భుతమైన ఫ్లాట్స్ ఇస్తామని, వారిని లక్షాధికారులను చేస్తామని చెప్పారు. ఇంకా నేటికీ 33 శాతం మంది రైతులకు ఫ్లాట్‌లను రిజిస్టర్ చేయలేదు. అమరావతికి పేరు పెట్టింది, అమరావతిని విధ్వంసం చేస్తున్నదీ చంద్రబాబే. ఏకంగా రూ.లక్ష కోట్లతో అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే ఆర్థిక వనరులు ఏపీకి ఉన్నాయా? లేకపోయినా నిర్మిస్తానని చంద్రబాబు ఎలా ప్రజలను మభ్యపెట్టారు? ఇవ్వన్నీ ప్రశ్నించినందుకు వైయస్‌ఆర్‌సీపీ అమరావతికి వ్యతిరేకం అంటూ మాపైన బురదచల్లారు. ప్రపంచస్థాయి రాజధానిని నిర్మిస్తుంటే వైయస్‌ఆర్‌సీపీ అడ్డుకుంటోందని అడ్డగోలు ఆరోపణలు చేశారు. అది పూర్తిగా అవాస్తవం. అమరావతి విషయంలో ఇది సెల్ఫ్ సస్టైన్ మోడల్ అని చంద్రబాబు చెప్పుకున్నారు. రాజధానికి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదని అబద్దాలు చెప్పారు. దీనిపై వాస్తవాలను మేం వెల్లడించాం. న్యాయస్థానంలో సమర్పించిన అఫిడవిట్‌లో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాజధానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులను సమకూర్చే స్థితిలో రాష్ట్రం లేదని ఆధారాలతో సహా అందించాం.

**అప్పులు తెచ్చి... అంచనాలు పెంచి... దోపిడీ**

చంద్రబాబు భయంకరమైన అప్పులు చేస్తూ, రాజధాని నిర్మాణం కోసం అని చెబుతున్నారు. ఇప్పటికే ఏకంగా రూ.52 వేల కోట్ల అప్పులు తీసుకువచ్చారు. గతంలో వైయస్ జగన్ ప్రభుత్వం అప్పులు చేస్తుంటే అది తప్పని, రాష్ట్రం శ్రీలంక అవుతుందని చంద్రబాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు అమరావతి నిర్మాణం పేరుతో ఏడీబీ బ్యాంక్ నుంచి రూ.15 వేల కోట్లు, కెఎఫ్‌డబ్ల్యు నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.26 వేల కోట్లు, సీఆర్‌డీఏ కమిట్ అయిన అప్పులు మరో రూ.21 వేల కోట్లు. ఇది ఎంత వరకు సమంజసం? ఈ రూ.52 వేల కోట్లు పారదర్శకంగా ఖర్చు చేస్తున్నారా? గతంలో రూ.48వేల కోట్ల టెండర్లను రూ.77 వేల కోట్లకు పెంచి మరీ పిలిచారు. ఎందుకు ఇంతగా అంచనాలు పెంచారు? గతంలో రూ. 2,271 కోట్లు శాసనసభ నిర్మాణంకు అంచనా వేస్తే, నేడు దానిని రూ.4,682 కోట్లు పెంచారు. అప్పటికీ, ఇప్పటికీ సిమెంట్, ఐరన్ రేట్లు తగ్గినా కూడా ఈ అంచనాలు ఎలా పెంచారు? అప్పులు తెచ్చి అమరావతి నిర్మాణం కాదు, దోపిడీకి పాల్పడుతున్నారు. కిలోమీటరు జాతీయ రహదారి నిర్మాణంకు రూ.20 కోట్లు ఖర్చు అవుతుంటే, అమరావతిలో మాత్రం ఏకంగా రూ.50 కోట్లు అంచనా వేశారు. ఇది దోపిడీ కాదా? ప్రజల ఆర్థిక స్థితిగతులను తాకట్టు పెడుతూ చంద్రబాబు చేస్తున్న చారిత్రాత్మక తప్పిదం ఇది.

**ప్రధానిని గ్రాంట్ ఎందుకు అడగలేదు?**

కేంద్రంకు టీడీపీ మద్దతు అవసరం కాబట్టి ప్రధాని రెండోసారి అమరావతి పనుల శంకుస్థాపనకు వచ్చారు. పరస్పర అవసరాలతో ఉన్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య రుణాలు ఎందుకు? నేరుగా గ్రాంట్‌లు తెచ్చుకోవచ్చు. దానివల్ల ప్రజలపై కూడా భారం పడదు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతిని 53 వేల ఎకరాలను సేకరించి సర్వనాశనం చేసి, అన్నీ తాత్కాలిక నిర్మాణాలు చేశారు.

## ఒక్కసారిగా మారిన వాతావరణం.. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- మొదటి పేజీ తరువాయి

వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. చర్లపల్లి, ఉప్పల్, కుషాయిగూడ, ఎల్బీనగర్ సహా పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, రంగారెడ్డి, సిరిసిల్లలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

- మొదటి పేజీ తరువాయి

ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరపున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీతో ఒమర్ అబ్దుల్లా భేటీ

- మొదటి పేజీ తరువాయి

ప్రధాన మంత్రి అధికారిక నివాసంలో వీరిద్దరి మధ్య భేటీ జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశం సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడితో సహా పలు కీలక అంశాలపై ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడి ఘటన అనంతరం నెలకొన్న పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. గత నెల 22వ తేదీన పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాద సంఘటన తర్వాత ప్రధాన మంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా నేరుగా సమావేశం కావడం ఇదే మొదటిసారి.

## ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన

- మొదటి పేజీ తరువాయి

పాలకులు అమరావతిలో విధ్వంసం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకోగలమనే నమ్మకం కలుగుతోంది. సీఎం నాయకత్వంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు సాధ్యమే. ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన. అందుకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తాం" అని పార్థసారథి తెలిపారు.

## తెలంగాణలో 33 జిల్లాలకు గాను 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళుతున్నాయి

- మొదటి పేజీ తరువాయి

కేవలం 2,500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం వాటి పొడవు 5,200 కిలోమీటర్లకు చేరుకుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను, 32 జిల్లాల మీదుగా ఇప్పుడు జాతీయ రహదారులు వెళుతున్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అనుసంధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్ల రూపాయల ఖర్చు ఎందుకంటూ విమర్శించి, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం రహదారుల అనుసంధానం కోసం అధిక నిధులు కేటాయిస్తోందని, పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రోడ్డు మార్గాలను నిర్మిస్తున్నామని అన్నారు. తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, అలాగే హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు.

## పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు.. నివేదిక ఉంది

- మొదటి పేజీ తరువాయి

వారి వెనుక ఎవరున్నారనే విషయాలు అమెరికా నివేదికలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ దాడి ఎవరు, ఎవరి కోసం చేశారనే వివరాలు కూడా నివేదికలో ఉన్నాయని తెలిపారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టును టర్కీలోని సౌదీ ఎంబసీలోనే ముక్కలు ముక్కలు చేశారని, అది చేయించింది ఎవరు, చేసింది ఎవరో కూడా అందరికీ తెలుసని అన్నారు. ఈ దుర్ఘటనను ప్రపంచమంతా ఖండించిందని, కానీ ట్రంప్ మాత్రం మిలియన్ల డాలర్లు తీసుకొని సౌదీని కాపాడారని ఆరోపించారు. రాజకీయాల్లో డబ్బుతో ఎవరినైనా కొనేసే కుట్రలు చేస్తున్నారని, ఆ చట్టాన్ని కూడా డబ్బుతో కొనేస్తున్నారని విమర్శించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, రష్యా ఆక్రమించిన 20 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యాకు ఇచ్చేయాలని ట్రంప్ మాట్లాడుతున్నారని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ట్రంప్ ప్రకారం చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని చైనాకు ఇచ్చేయాలా అని ప్రశ్నించారు. ఆ విషయానికి వస్తే చైనా ఆక్రమించిన హాంకాంగ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రాంతాలను కూడా ఆ దేశానికే ఇచ్చేయాలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ప్రతి ఫిర్యాదు పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం
## ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం
## మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 3:**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా మర్రిపూడి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ద్వేయం. ప్రజల నుంచి వచ్చిన ప్రతి పిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. ఇవాళ మొత్తం 250కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించాం. వాటిలో 100 కి పైగా రెవిన్యూ సమస్యలే వీటిపై జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. నేడు 25 రెవెన్యూ వినతులు పరిష్కరించాం, మరో 70 వినతులు 15 రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ వంటి సమస్యలు కూడ త్వరలో పరిష్కరిస్తాం. భూ ఆక్రమణల ఫిర్యాదులపై విచారణ జరిపి నిజమని తేలితే భాద్యలపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోమవారం నాడు పొన్నూరులో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్నారు, ఐవీఆర్ఎస్ ద్వారా కాల్ చేసి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అమరావతి పున : ప్రారంభం సభకు వచ్చిన జన సందోహం చూసి వైసీపీ నేతలకు కళ్ళు బైర్లు కమ్మాయి. రూ.49 వేల కోట్ల పనులతో అమరావతికి పునరుజ్జీవం మొదలైంది. ప్రధాని మోదీ సహకారం సీఎం చంద్రబాబు విజన్ తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకోవడం తథ్యం. అమరావతి, పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారనున్నాయని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.



## గిద్దలూరు నియోజకవర్గానికి నాబార్డ్ నిధుల నుండి

# రూ. 7 కోట్ల నిధులు మంజూరు

### శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నిరంతర కృషి ఫలితం



**గిద్దలూరు పెన్ పవర్ మే 3**

గిద్దలూరు నియోజక వర్గం లో పలు గ్రామాలకు మధ్య ఉన్న ప్రధాన రహదారులు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకుండా తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రహదారులపై రాళ్లు బయట పడిపోయిన పరిస్థితులు నెలకొనడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల మధ్య రవాణా నిలిచిపోవడం, వానాకాలంలో రాళ్లు తేలిన మార్గాలు ప్రయాణానికి అసాధ్యంగా మారడం లాంటి సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అప్పట్లో పరిష్కారం చూపించే నాధుడే కరువయ్యారు. ఈ నేపథ్యంలో, గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా పరిశీలించి తక్షణమే స్పందించి. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి నాబార్డ్ నిధుల ద్వారా మొత్తం రూ. 7 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో మూడు ముఖ్య రహదారుల అభివృద్ధికి మంజూరులు లభించాయి దీంతో ఆయాప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఎన్ని ఏండ్లుగా ఎదురు చూస్తున్న తమ కల నెరబోతుండటంతో ఆయాగ్రామాల ప్రజల ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి ఈనాబార్డు నిధులతో నాగులవరం గ్రామం నుండి వెలగలపాయ గ్రామం వరకు –అర్ధవీడు మండలం. రహదారి పొడవు: 3.50 కిమీ 1.50 కోట్లతో రోడ్డు నిర్మాణం చేస్తారు. ఎర్రబాలెం గ్రామం నుండి మోహిద్దీన్ పురం వరకు – కంభం అర్ధవీడు మండలాలు. రహదారి పొడవు: 4.10 కిమీ 1.50 కోట్లు సీతారామాపురం నుంచి కొనపల్లె వరకు (జాతీయ రహదారి చేరిక) – బెస్తవారిపేట మండలం లో రహదారి పొడవు: 19.11 కిమీ 4.00 కోట్లునిధులు మంజూరు అయ్యాయి. కాకుండా గిద్దలూరు –పాములపల్లె రోడ్డుకు కూడా నిధులు మంజూరు అయ్యాయి పనులు కూడా త్వరలోనే పారబించనున్నారు. ఈ రోడ్లు పూర్తయితే ప్రజల కష్టాలు తీరినట్లే. ఈరోడ్ల నిర్మాణంకోసం ఏండ్ల తరబడి ఎదురుచున్న ప్రజల కలలు నేతవేరబోతున్నాయి. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలే తన తొలి ప్రాధాన్యత అని, ప్రజల దైనందిన సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నదే తన ప్రధాన లక్ష్యమని ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల మంజూరు వల్ల ప్రజలకు నిజమైన ఉపశమనం లభిస్తుందని, ఇకపై కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయనీ, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు."

## సచివాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# ఎమ్మెల్యే ఇంటూరి

### ఉద్యోగులందరూ విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాలి.
### విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు –హాజరు పట్టికలి సంతకాలు తప్పనిసరి
### ప్రభుత్వం పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలి
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 3**

సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకుండా , ప్రజలకు అందుబాటులో లేకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాఖవరం సచివాలయ ఉద్యోగులు ను హెచ్చరించారు. శనివారం శాఖవరం సచివాలయం ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా హాజరు పట్టి మరియు రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలని,అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు . విధులకు సక్రమంగా హాజరుకాకుండా ప్రజలకు అందుబాటులో లేకపోతే ప్రజలనుంచి ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు . నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ పని చేయాలన్నారు.





# ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి

### పొగాకు కొనుగోలుకు కంట్రోల్ రూం ఏర్పాటు
### ప్రతిరోజు కొనుగోలు తీరును
### పర్యవేక్షించనున్న అధికారులు
### నలుగురు అధికారులతో విక్రయాలపై పరివేక్షణ

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 03**

బర్లీ పొగాకు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. పొగాకు కొనుగోలు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఆదేశాలు జారీ చేశారు. బర్లీ టొబాకో కొనుగోలుపై పర్యవేక్షణ విక్రయాల తీరు తెన్నులు ఈ కంట్రోల్ రూమ్ పనిచేయనుంది. బర్లీ పొగాకు రైతులు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం గత నెల 29న ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు రైతులు, రైతు సంఘాలు, పొగాకు కంపెనీ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించింది. దీనికి స్పందించిన ప్రభుత్వం కొనుగోలుపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసింది. దీనిలో పొగాకు, వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులతో మోనిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. గుంటూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రమేష్, అగ్రికల్చర్ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి జ్యోతి, టొబాకో ఫీల్డ్ ఆఫీసర్ ఎ వంశీకృష్ణ, ఇండియన్ టొబాకో అసోసియేషన్ మెంబర్ ఎన్ శ్రీనివాసరావులతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో పొగాకు రోజువారీ విక్రయాలను పర్యవేక్షించేందుకు గుంటూరులోని పొగాకు బోర్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బర్లీ–బ్లాక్ టొబాకో కొనుగోలు చేసిన వివిధ పొగాకు కంపెనీల నుండి అధికారుల కమిటీ ప్రతిరోజూ సమాచారాన్ని సేకరించి, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రతి రోజు సాయంత్రం 06.00 గంటలకు నివేదికను అందజేయనున్నారు. రైతుబిడ్డగా రైతు సమస్యలు తెలిసిన అధికారిగా పొగాకు రైతుల సమస్యను పరిష్కరించేలా ఎమ్మెల్యే ఏలూరి చూపిన చొరవ కృషి పట్ల రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.



## మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందిన సయ్యద్ షారుక్ బాషా

**అభినందనలు తెలిపిన విద్యావంతులు, గ్రామస్తులు**




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 3**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామమునకు చెందిన గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సయ్యద్ దౌలత్ బాషా సోదరుడు సయ్యద్ బందిగీ సాహెబ్(బాబు) సయ్యద్ ఫైజున్ దంపతుల కుమారుడు సయ్యద్ షారుక్ యు ఎస్ ఏ లోని చికాగో లో మాస్టర్ ఆఫ్ సైన్సు నందు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి పట్టా పొందారు ఈ సంద ర్భంగా విశ్వవిద్యాలయం ఆవరణలో గ్రాడ్యుయేట్ ప్రధానోత్సవం కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ సైన్సు పట్టాను విశ్వవిద్యాలయం ప్రముఖులచే అందుకున్నారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్నతవిద్యను అభ్యసించి సమగ్ర విషయాలు అవగాహన చేసుకుని అనేక పరిశోధనలు చేసి అనేక విషయాలు సేకరించి విజయము సాధించి విశ్వవిద్యాలయం వారిచే పట్టా పొందిన సయ్యద్ షారుక్ బాషాను మరియు సయ్యద్ బందిగీసాహెబ్(బాబు) సయ్యద్ ఫైజున్ దంపతులను మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, విద్యావంతులు, అభిమానులు, బంధువు మిత్రులు, కోవిలంపాడు గ్రామస్థులు అభినందించారు.

## మే 5నుండి చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 03**

ప్రకాశం బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు చిల్డ్రన్ సమ్మర్ క్యంపును ఉచితంగా ఎల్బీజీ భవన్ లో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ నాయకులు వినోద్, వీరాస్వామి, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి ఇంద్రజ్యోతి, మ్యాజిక్ రామన్, జనవిజ్ఞాన వేదిక నగర కార్యదర్శి రంగారెడ్డి తెలిపారు. గత 3 సంవత్సరాల నుండి వేసవి కాలంలో 10రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వేసవికాలములో విద్యార్థులు టివి,సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా వారిలోని సృజనాత్మకతను బయటకి తీయడానికి సైన్స్ ప్రయోగాలు, క్రాఫ్టింగ్, ఫన్ని మ్యాథ్స్, సెల్ఫ్ డిఫెన్స్, మెమరీ గేమ్స్, మ్యాజిక్, పాటలు, ఆటలు, కథలు నేర్పించడం, మహానీయుల జీవితాలు పరిచయం చేయడం జరుగుతుందని తెలిపారు. 4వ తరగతి నుండి 10వ తరగతి లోపు విద్యార్థులు మాత్రమే ఈ క్యాంపులో పాల్గొనాలని,రిజిస్ట్రేషన్ కోసం 9490300412, 9290039482 నంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

## దశదినకర్మ కర్మకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 3**

మండలంలోని శాఖవరం గ్రామంలో వడ్లమూడి వరమ్మ ఇటీవల మరణించారు. శనివారం వడ్లమూడి వరమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకట్రావు, కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పాండురంగారావు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని వెనుకవైపు ఢీకొట్టిన కారు

**గోనెపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు**

**కారును ఆపకుండా పారిపోయిన కారు డ్రైవర్**

**ప్రమాదంలో ఊడి కిందపడిన కారు నెంబర్ ప్లేట్**

**గాయపడిన ఇరువురిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలింపు**

**దొరికిన నెంబర్ ప్లేట్ ఆధారంగా కారు వివరాలు సేకరిస్తున్న కొమరోలు పోలీసులు**







**కొమరోలు పెన్ పవర్ మే 3**

కొమరోలు మండలం మదవపల్లె క్రాస్ రోడ్ సమీపంలో గోనేపల్లి గ్రామస్తులు నిర్మించిన బాట పోలేరమ్మ ఆలయం సమీపంలో శనివారం మధ్యాహ్నం ముందువైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు వస్తున్న కారు బలంగా ఢీ కొట్టిన ప్రమాద సంఘటన జరిగింది ఆ ప్రమాదంలో కొమరోలు మండలం గోనెపల్లికి చెందిన ముప్పావుల చెన్నయ్య, అరతోటి వెంకటసుబ్బయ్య లకు తీవ్ర గాయాలు అయ్యాయి. అందిన వివరాల మేరకు గోనెపల్లి కు చెందిన చెన్నయ్య, వెంకటసుబ్బయ్య తమ ద్విచక్ర వాహనంపై శనివారం ఉదయం కొమరోలు కు వచ్చి పనులు ముగించుకొని మధ్యాహ్నం ఇంటికి వెళ్తున్నారు. ద్విచక్ర వాహనం మదవపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోని పోలేరమ్మ గుడి వద్దకు చేరుతుండగా ,కొమరోలు వైపు నుంచి పోరుమామిళ్ల వైపు వెళుతున్న గుర్తు తెలియని కారు మోటార్ బైక్ ను వెనుక వైపు బలంగా ఢీకొన్నది .ఆ ప్రమాదంలో మోటార్ బైక్ పై ఉన్న చెన్నయ్య, వెంకటసుబ్బయ్య లకు తీవ్ర గాయాలయ్యాయి .ఆ సంఘటన చూసిన స్థానికులు 108 వాహనానికి , క్షతగాత్రుల బంధువులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న బంధువులు గాయపడిన ఇరువురిని 108 వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరికి కాలు ఫ్రాక్చర్ అయినట్లుగా భావిస్తున్నారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు డ్రైవర్ కారును ఆగకుండా పారిపోయాడు.అయితే కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సందర్భంలో కారు ముందు భాగంలో ఉన్న నెంబర్ ప్లేటు విరిగి రోడ్డుపై పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలంలో లో లభించిన నెంబర్ ప్లేట్ ఆధారంగా కారు వివరాలను సేకరిస్తున్నారు .గాయపడిన వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు.

## విజ్ఞానం, వినోదం కల్పిస్తున్న గ్రంథాలయం

## ఘనంగా వేసవి విజ్ఞాన శిబిరం

**ఆటలు, పాటలు నీతికథలు నేర్పుతున్న ఫ్యాకల్టీ**





**గిద్దలూరు పెన్ పవర్ మే 3**

గిద్దలూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞానశిభిరంన్ని గ్రంథ పాలకు రాలు ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గత ఐదు రోజులుగా విజ్ఞాన శిబిరంలో 50 మంది పైగా పాల్గొని విజ్ఞాన సముపార్జన చేస్తున్నారు . ఈవేసవి విడిదిలో పిల్లలకు ఉపాధ్యాయులు ఆట ,పాటలతో అలరింప చేస్తున్నారు. నీతి కథలు చదివిస్తూ ఆ కథ లోని నీతిని భోధిస్తూ ,ఆ సారాంశాని విషధీకరిస్తూ మంచిని అలవాటుచేసుకునే విధంగా తీర్చిదిద్దుతున్నారు, కాకుండా సంప్రదాయ అట్లను ఆడిస్తూ పిల్లల్లో ఉత్సహాన్నీ నిపుతున్నారు. వీటి పట్ల పిల్లల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆట పాటల్లో పిల్లల్ని పాల్గొనేవిధంగా చేసి వారిలోని ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం ఆకట్టుకుంటున్నాయి. దీంతోపాటు పుస్తక పఠనం అలవరు స్తున్నారు. దేశనాయకుల చరిత్రలు, పురాణ ఘాదలను నిపిస్తున్నారు.చిత్రలేఖనం లో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు మెడీలో స్నాక్స్ కూడా ఇస్తున్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో జె ఎమ్ శివప్రసాద్ ఎస్ కె నాగురువలి, టి వెంకటేశ్వర రావులు టీచర్లు గా వ్యవహరిస్తున్నారు

## ఘనంగా రామయోగి స్వామి తిరునాళ్ళు

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్**





**గిద్దలూరు పెన్ పవర్ మే 3**

రాచర్ల మండలం, అచ్చంపేట గ్రామంలో రామయోగి స్వామి వారి తిరుణాళ్ళు ఘనంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం ఎడ్ల బండలాగుడు పోటీలను ఆలయకమిటీ ఏర్పాటు చేసింది ఈ పోటీలను గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి చర్నా కొలచేత ధరించి తలకు రుమాలు చుట్టి సంప్రదాయంగా ఎడ్ల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు అంతకుముందు కృష్ణ కిషోర్ రెడ్డికి ఆలయ కమిటీ అలయమర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో కృష్ణ కిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ ఆయన్ను దుశ్శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గో న్నారు.

## డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**- జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**- నేరాల నియంత్రణ కు శ్రీ హర్షిణి కాలేజీ యాజమాన్యం డ్రోన్ కెమెరా అందజేత**




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 03**

ప్రకాశం జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు, ట్రాఫిక్, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కోసం మద్దిపాడు మండలం, ఏడుగుండ్లపాడు గ్రామంలోని శ్రీ హర్షిణి కాలేజీ చైర్మన్ గోరంట్ల రవి కుమార్ శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కి అత్యాధునిక సాంకేతికతతో కూడిన డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను మద్దిపాడు పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణలో, శాంతిభద్రతల పరిరక్షణలో, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సిబ్బందికి ఎంతోగా ఉపయోగపడుతుందని, ఈ డ్రోన్ కెమెరా అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలు మరియు వీడియోలను తీయగలదని, దీని ద్వారా విస్తృతమైన ప్రాంతాలను నిఘా ఉంచడానికి, నేరస్థలాలను పరిశీలించడానికి మరియు ట్రాఫిక్ ను పర్యవేక్షించడానికి వీలవుతుందన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాలు ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, మద్దిపాడు ఎస్సై శివరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎన్ఆర్ ఫర్నిచర్స్ మరియు హోమ్ నీడ్స్ ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**బెస్తవారిపేట, పెన్ పవర్ మే 3**

బెస్తవారిపేట పట్టణంలోని ఎంపిడీఓ కార్యాలయం సమీపంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పానుగంటి నరసింహారావు నూతనంగా ఏర్పాటు చేసిన పిఎన్ఆర్ ఫర్నిచర్స్ మరియు హోమ్ నీడ్స్ షాపును శనివారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని ఫర్నిచర్స్ షాప్ మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని పానుగంటి నరసింహారావు కుటుంబ సభ్యులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణంలోని పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువు వెలకట్టలేని, తరగని సంపద

**విద్యార్థులు చిన్నతనం నుంచే తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం అలవాటు చేసుకోవాలి.**

**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే.**

**విద్య, వినయం, క్రమశిక్షణ, విధేయత, విద్యార్థులకు ఆభరణాల వంటివి.**

**పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో కొమరోలు మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య.**













**కొమరోలు పెన్ పవర్ మే 3**

విద్యార్థులకు చదువు తరగని, వెలకట్టలేని సంపద అని అలాంటి సంపదలను గురువుల నుంచి పొందాలని కొమరోలు మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య పేర్కొన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 600కు 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు మండల అధ్యక్షురాలు అమూల్య ఆధ్వర్యంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. కొమరోలు లోని మండల పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించిన అభినందన సన్మాన సభకు కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య, కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు ,మార్కాపురం విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి అమరేశ్వర రావు ,తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి ,ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .ఆ సందర్భంగా మండల అధ్యక్షురాలు అమూల్య మాట్లాడుతూ చదువు విద్యార్థులకు వెలకట్టలేని తరగని సంపదని ,అలాంటి విజ్ఞానాన్ని విద్యార్థులు వినయ విధేయ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయుల నుంచి పొందాలని ఆమె కోరారు. తల్లిదండ్రులను , ఉపాధ్యాయులను గౌరవించడం మంచి సాంప్రదాయమని, అందువల్ల విద్యార్థులు బాల్యం నుంచి వాటిని అలవాటు చేసుకోవాలన్నారు. విద్యా ,వినయం ,విధేయత, క్రమశిక్షణ ,సత్ప్రవర్తన విద్యార్థులకు ఆభరణాలు అంటివని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి కృషి పట్టుదలతో చదవగలిగితే అత్యుత్తమ ఫలితాలు సాధించటం అసాధ్యం కాదని అన్నారు. సెల్ఫోన్లకు ,చెడు వ్యసనాలకు, ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తు వైపు దృష్టిసారించి ముందుకు సాగాలని ఆమె సూచించారు. కొమరోలు మండలం జిల్లాలో వెనుకబడి ఉన్నప్పటికీ చదువులో కొమరోలు మండల విద్యార్థులు మంచి ప్రతిభ కనపరుస్తూ కొమరోలు మండలాన్ని జిల్లా స్థాయిలో నిలబెడుతున్నారని ఆమె పేర్కొన్నారు .ఎస్సై నాగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు దైవ సమానులని అలాంటి వారిని గౌరవించడం విద్యార్థులు బాల్యం నుంచి నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ తమ పిల్లలను చదివిస్తున్నారని, అందువల్ల విద్యార్థులు గొప్ప చదువులు చదివి తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు .తల్లిదండ్రులను గురువులను గౌరవించలేని చదువులు వ్యర్థమని అన్నారు. ముఖ్యంగా బాలికలు తాము ఎదుర్కొంటున్న కష్టనష్టాలను, సుఖసంతోషాలను తల్లిదండ్రులతో, మహిళ ఉపాధ్యాయులతో పంచుకుంటూ ఉండాలని కోరారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలని పోటీ తత్వం పెంచుకోవాలని అన్నారు .విద్య అనేది విద్యార్థిని ఉన్నత స్థాయి చేరుస్తుందని వాస్తవాన్ని గుర్తించాలన్నారు. మార్కాపురం విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి అమరేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానాన్ని అందించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తున్న గురువులను జీవితాంతం గుర్తుపెట్టుకోవాలన్నారు .విద్య దైవంతో సమానమని ,విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .కొమరోలు మండలంలో ఎంతోమంది గొప్పవిద్యవంతులు, కలెక్టర్లు, పారిశ్రామికవేత్తలు సమాజ సేవకులు ఉన్నారని , అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ సైన్సు ఉపాధ్యాయులు విశ్వరూప చారి మాట్లాడుతూ విద్యార్థులకు నిర్లక్ష్యం ,నీరసం పనికిరాదని, కృషి పట్టుదల బాధ్యతతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆ సందర్భంగా ఆయన ఆలపించిన అభ్యుదయ గేయం సభికులను ఆనంద పరవశులను చేసింది. అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 600కు 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. 581 మార్కులు సాధించి కొమరోలు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సర్వైట్ పాఠశాల విద్యార్థిని కే హర్షితను, అలాగే మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల విద్యార్థులను, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఆ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య, కొమరోలు ప్రభుత్వ హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ అశ్విని కుమార్ ఎస్ పి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు శివ రంగారెడ్డి తో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు.

## మాలకొండ ఆదాయం రూ 11,79,689

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 3**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 11,79,689ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం ద్వారా 6000, కుంకుమార్చన ద్వారా 20,840, వివాహాలు ద్వారా 6000 , తలనీలాలు 72,375, వాహన పూజలు ద్వారా 3,040 వచ్చింది. 4,352 మంది భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. వారి నుంచి 4,35,200 ఆదాయం వచ్చింది. స్థల పురాణ పుస్తకాల అమ్మకం ద్వారా 680 రూములు అద్దెల ద్వారా 35,330 కవర్లు అమ్మకం ద్వారా 8,700, లడ్డు ప్రసాదం ద్వారా 2,47,390 అన్నదాన విరాళాల ద్వారా 3,30,518 ఇతర విరాళాల ద్వారా 13,616 ఆదాయం వచ్చింది. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## నీట్ పరీక్షా కేంద్రాల పరిశీలన





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 03**

ఈ నెల 4వ తేదీన ఒంగోలులో జరిగి నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా శనివారం పరిశీలించారు. డిఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూల్, జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయం, డిఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజీలను ఈ పరీక్షలకు సెంటర్లుగా ఏర్పాటు చేశారు. ఈ నేపధ్యంలో పరీక్షల నిర్వహణకు వీటిల్లో చేసిన ఏర్పాట్లను కలెక్టరు తనిఖీ చేసాడు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 5 సెంటర్లలో 1473 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రతి సెంటరుకు రెవెన్యూ, పోలీసు శాఖల తరపున ప్రత్యేక నోడల్ అధికారులను నియమించామన్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరు వెంట డిఆర్ఓ బి. చిన ఓబులేసు, పరీక్షల నిర్వహణ సిటి కో-ఆర్డినేటర్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.

## పాఠశాలల పరిరక్షణ కోసం 5న కనిగిరిలో ఏపిటిఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 3**

అన్ని ప్రాథమిక పాఠశాల ల్లో 1 నుండి 5 తరగతులు ఉండే విధంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలు లేదా బేసిక్ ప్రైమరీ స్కూల్స్ మాత్రమే ఉండాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లు ను కొనసాగించాలని, 1 నుండి 5 తరగతులు హై స్కూల్ కు అనుసంధానం చేసే విధానం విరమించుకోవాలనే తదితర డిమాండ్ ల సాధన కోసం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 5 వ తేదీ ఉదయం 10 గంటలకు కనిగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమం లో ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు.ప్రభుత్వం మారినా అధికారులు తమ ఇష్టారీతిన వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థ ను గందర గోళం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన అన్ని యూపీ స్కూల్స్ కొనసాగించాలని,ఉన్నత పాఠశాలలో 45 మంది దాటినచోట రెండవ సెక్షన్, ఆపై ప్రతి 35 మందికి అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని , ప్రతి ప్రాథమిక పాఠశాల కు 2 ఎస్ జి టి పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న 3 డిఏ లు విడుదల చేయాలని, 12 వ పి ఆర్ సి ప్రకటన విడుదల చేయాలని, 30% మధ్యంతర భృతి చెల్లించాలని, 11 వ పిఆర్సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యల పరిష్కారం కొరకు 05.05.25 ఉదయం 10 గంటలకు కనిగిరి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ఏపిటిఫ్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమం లో మండలం లోని ఉపాధ్యాయులు విరివిగా హాజరై ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## కోవిలంపాడులో ఘనముగా రజ్జాబ్ బాషా పుట్టినరోజు వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 3**

చంద్రశేఖరపురం మండలం లోని కోవిలంపాడు గ్రామమునకు చెందిన ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా జన్మదినోత్సవ వేడుకలు కోవిలంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి షేక్ రజ్జాబ్ బాషాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ,నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి , అమడసాని కేశవ రెడ్డి, గోను రాజశేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాలకాశయ్య ,షేక్ అహమ్మద్, షేక్ ఖాదర్ బాషా ,షేక్ మహబూబ్ ,షేక్ ఖలీల్ , టిడిపి యూనిట్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య ,షేక్ చిన్న ఖాజావలి ,రుసుము ఖాజావలి ,రావుల సూరి ,తెలుగు దేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## చింతపూడి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా పసుపులేటి గురుకృష్ణ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మే 3**

చంద్రశేఖరపురం మండలం చింతపూడి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులుగా పసుపులేటి గురు కృష్ణ, ఉపాధ్యక్షులుగా దేవాండ్ల హజరత్, ప్రధాన కార్యదర్శిగా ముప్పాళ్ళ శ్రీనివాసరాజు, బూత్ కన్వీనర్ గా ముప్పాళ్ళ నరసింహారాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, శ్రీనివాస వర్మ, హస్తి వీరాంజనేయులు, యూనిట్ ఇంచార్జి లు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పొదిలి ఏఎంసీ చైర్మన్ కలసిన సంఘమిత్ర సంఘమిత్ర డాక్టర్ సందీప



**పొదిలి, పెన్ పవర్, మే 3**

పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ సయ్యద్ ఇమాంసకు అభినందనల వెల్లువ వస్తోంది ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైనప్పటినుండి వివిధ స్థాయిలకు చెందిన పలువురు అభినందిస్తున్నారు అందులో భాగంగా శనివారం నాడు రమేష్ సంఘమిత్ర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇమాంసాను కలసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు వైద్య రంగంలో ఉంటున్న ఇమాంస ఏఎంసి చైర్మన్ పదవిని పొందడంతో పలువురు వైద్యులు తమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ ఇమాంస మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేసిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే తనకు అప్పగించిన పదవిని పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని ఇమాంస చెప్పారు, రైతులకు అన్ని విధాల న్యాయం జరిగే విధంగా తన శాసశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇమాంస హామీ ఇచ్చారు.

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

## అవమానభారంతో రైతులకు ముఖం చూపించలేకే ..

## రాజధాని సభకు జగన్ ముఖం చాటేశాడు

**అధికారంలో ఉండి కన్నూమిన్నూ కానకుండా వ్యవహరించారు.. నేడు ప్రజల కళ్లలోని సంతోషం చూడలేకే రాజధాని వేడుకకు దూరమయ్యారు.: ప్రత్తిపాటి.**

**నిత్యకల్యాణంలా జరిగే అమరావతి పనుల్ని చూస్తూ, వేధించిన రైతుల ఎదుటే తన రాజకీయ కార్యకలాపాలు సాగించాలనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 03:**

చిలకలూరిపేట: " అమరావతి పున: నిర్మాణ ఘట్టాన్ని యావత్ భారతావని ఉత్సుకతతో తిలకించింది. 5 కోట్ల ఆంధ్రుల కళ్లు చెదిరిపోయేలా, అమరావతిపై అకారణంగా అక్కసువెళ్లగక్కిన వారు కళ్లలో నిప్పులు పోసుకునేలా రాజధాని సభ నభూతో అన్నట్టుగా భారీస్థాయిలో విజయవంతమైంది. ప్రధాని మోదీ వ్యాఖ్యలు, రాజధానికి అండగా ఉంటానన్న ఆయన భరోసా తెలుగుజాతిలో ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మతృప్తిని నింపాయి. ప్రధాని ప్రసంగంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండటమే దానికి నిదర్శనం. దైవానుగ్రహంతో అన్నీ అనుకూలించి, సకాలంలో అమరావతి నిర్మాణం పూర్తై, ఆ మహానగరం తమ బిడ్డలకు బంగారు భవిష్యత్ ను అందించాలన్నదే ప్రజల మనోవాంఛ.

**నిత్యకల్యాణంలా జరిగే అమరావతి పనుల్ని. రైతుల ఆనందాన్ని చూస్తూ రాజధానిలో తిరగాలనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి**

చంద్రబాబు పట్టుదల, అకుంఠిత దీక్షతో కేంద్రం చేయూతతో మూడేళ్లలో అమరావతిలో కీలక నిర్మాణాలు పూర్తికావడం తథ్యం. ఆ మహానగరం అందించే ఫలాలు ప్రజలు అనుభవించడం ఖాయం. ముగిసిన ఐదేళ్లలో అధికార గర్వంతో అమరావతిని విధ్వంసం చేసిన వారు, లేనిపోని విషప్రచారంతో ప్రజా రాజధానిపై దుమ్మెత్తిపోసినవారు ప్రజల జయజయ ధ్వానాల మధ్య, ప్రధాని.. ముఖ్యమంత్రి ప్రసంగాల సాక్షిగా తెల్లబోయి ఉంటారు. ప్రజలు నమ్మి కట్టబెట్టిన అధికారాన్ని జగన్ తన స్వార్థ, దోపిడీ ప్రయోజనాలకు వినియోగించుకున్నాడు. అధికారం తన జన్మహక్కు అన్నట్టుగా కన్నూమిన్నూ కానకుండా విర్రవీగుతూ, తన మాటే నెగ్గాలన్న అహంకారంతో దురుద్దేశంతో ప్రజలందరి రాజధాని అమరావతిని విధ్వంసం చేశాడు. భూములిచ్చిన రైతులు, రాజధాని ప్రాంత మహిళలపై దేశచరిత్రలో ఏ పాలకుడు వ్యవహరించని విధంగా అమానుషంగా ప్రవర్తించాడు. తప్పుడుకేసులు, అసమగ్ర చట్టాలతో వారిని చిత్రహింసలకు గురిచేశాడు. మూడు రాజధానులంలూ వారి గుండెల్లో ఆరనిచిచ్చు రేపి, ఆనందించాడు. అధికార గర్వంతో అలా చేసినందుకే ఇప్పుడు అవమానభారంతో అమరావతి సభకు ముఖం చాటేశాడు. రాజధాని రైతులకు తన ముఖం చూపించలేక ప్రధాని హాజరైన సభకు సైతం గైర్హాజరయ్యాడు. మునుముందు తాను అదే ప్రాంతంలో ఉండాలని, అక్కడి ప్రజలమధ్యనే తిరుగుతూ తన రాజకీయ కార్యకలాపాలు సాగించాలనే వాస్తవాన్ని జగన్ గుర్తించాలి. నిత్యకల్యాణంలా అమరావతిలో జరిగే పనుల్ని, రైతులు, రైతుకూలీల సందడిని చూస్తూ, ఆ ప్రాంతప్రజల మధ్యనే తలదించుకొని రోజులు గడపాలనే కఠోర వాస్తవాన్ని గ్రహించి, ఆయన గుండెనిబ్బరంతో వ్యవహరించడం అలవాటు చేసుకోవాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సత్కారం

**వేటపాలెం,పెన్ పవర్,మే 03**

వేటపాలెంలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో వేటపాలెం మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలు అయిన పందిళ్ళపల్లి, వేటపాలెం గర్ల్స్, బిబిహెచ్, అక్కయపాలెం, దేశాయిపేట మరియు కొత్తపేట హైస్కూల్ లలో మొదటి స్థానం సాధించినటువంటి విద్యార్థినీ, విద్యార్థులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వేటపాలెం మండల శాఖ (యుటిఎఫ్) సేవా దృక్పథంతో ఘనంగా మెమొంటో మరియు నగదు ప్రోత్సాహంతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వేటపాలెం మండలం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి, జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లి లో చదివి 596 మార్కులు సాధించి, ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని, బాపట్ల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న సజ్జా దివ్యశ్రీ విద్యార్థులలో మణిహారమని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు పింజల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బిక్షాలు బాబు, జిల్లా కార్యదర్శి పాలెపు సురేష్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, సీనియర్ కామ్రేడ్ గౌరాభత్తుని సూరిబాబు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదాల







ఫణి సత్యనారాయణ, పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.



శేఖర్ రావు, జిల్లా కౌన్సిలర్ ఉమ్మిటి వేణుగోపాలరావు ఇతర పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు ఉండాలి

**అసంఘటిత కార్మికులకు అవగాహన -ప్రిన్సిపల్ జూ నియర్ సివిల్ జడ్జి ఓకార్**



**గిద్దలూరు పెన్ పవర్ మే3**

మేడే సందర్భంగా 1మే నుండి 7.మే వరకు ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జరుగుచున్న వారోత్సవాలలో భాగంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమమునకు గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలని ,చెడు అలవాట్లను విడనాడాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఒక్కరు అందుకోవాలని, అందులో ఏవైనా ఆటంకాలు ఏర్పడితే సంబంధిత ప్రభుత్వ శాఖ ను సంప్రదించి అడ్డంకులకు తొలగించుకోవాలని తెలియజేశారు. ఏవైనా క్రిమినల్ కేసులలో అరెస్ట్ అయిన వారిని పోలీసులు 24 గంటలలో న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టాలని తెలియజేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని ,బాల బాలికలు ఇద్దరు సమానమేనని అన్నారు. వారి అభ్యున్నతికి తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని, అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పొందాలన్నారు.ఏమైనా ప్రమాదాలు జరిగితే సదరు కార్డుదారులను ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఉచిత న్యాయ సహాయము గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ యస్.కె.ఖాదర్ వలీ మాట్లాడుతూ పంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ లందరికీ, ఈపీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం జరిగినదని, ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి, ప్రధానమంత్రి జనధన్ పథకాలు అరులని తెలియజేశారు. వారికి ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలు, వాటి ఫలాలు అందుతున్నాయని జడ్జి కి తెలియ జేశారు. ఈ కార్యక్రమం నందు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ ఐ. శ్రీనివాసులు, మేనేజర్ బి.వి. రంగారావు, అసిస్టెంట్ ఇంజనీర్ కె. పోర్షియా, ప్యానల్ లాయర్ ఎం.పిచ్చయ్య, న్యాయవాది వి. బాలకృష్ణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. చెన్నకేశవులు పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.



## మోటార్ బైక్ ను ఢీ కొట్టి పారిపోయిన కారు ఆచూకీ లభ్యం

**కొమరోలు మండలం మధవపల్లి క్రాస్ రోడ్డు వద్ద శనివారం మధ్యాహ్నం మోటార్ బైక్ ను వెనుక వైపు నుంచి గుర ఢీకొట్టిన కారు.**

**గాయపడిన మోటర్ బైక్ పై ఉన్న ఇరువురు వ్యక్తులు.**

**కొమరోలు పెన్ పవర్ మే 3**



కొమరోలు మండలం మధవపల్లె క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీ కొట్టి ఇరువురు వ్యక్తుల తీవ్రంగా గాయ పడుటకు కారణమై ఆపకుండా వెళ్లిపోయిన కారును శనివారం సాయంత్రం అల్లినగరం గ్రామస్తులు ఆ గ్రామానికి వెలుపల కనుగొన్నారు. కొమరోలు మండలం గోనెపల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య, వెంకటసుబ్బయ్య అనే ఇరువురు వ్యక్తులు మోటార్ బైక్ పై శనివారం ఉదయం కొమరోలుకు వెళ్లి పనులు ముగించుకొని మధ్యాహ్నం తిరిగి గోనెపల్లికి వెళ్తున్నారు .మార్గమధ్యంలో మదవపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న గుర్తుతెలియని కారు మోటర్ బైక్ను వెనుక వైపు బలంగా ఢీకొన్నది. ఆ ప్రమాదంలో మోటర్ బైక్ పై ఉన్న చెన్నయ్య, వెంకటసుబ్బయ్య లకు తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే కారు డ్రైవర్ కారును ఆపకుండా కారు తో పాటు పారిపోయాడు. బైక్ను కారు ఢీకొన్న సందర్భంలో కారు ముందు భాగంలో ఉన్న నెంబర్ ప్లేట్ ఊడి ప్రమాద స్థలంలో పడింది. కాగా పారిపోయిన కారు డ్రైవర్ కారును అల్లినగరం గ్రామానికి దక్షిణం వైపున మూడు కిలోమీటర్ల దూరంలో కంకర మండెల చాటున కారును వదిలి పారిపోయాడు. శనివారం సాయంత్రం అటుగా వెళ్లిన అల్లినగరం గ్రామస్తులు కంకర మండెల మాటున ఉన్న కారును గమనించి కారు వెనుక భాగాన ఉన్న నెంబర్ను పరిశీలించారు. ప్రమాద సంఘటనలో లభించిన కారు నెంబర్ ప్లేట్ పై ఉన్న నెంబరు, కారు వెనుక నెంబర్ ప్లేట్ పై ఉన్న కారు నెంబరు ఒకటిగా నిర్ధారించుకోవడంతో మోటార్ బైక్ ను ఢీకొన్న కారు అదేనని నిర్ధారించుకున్నారు. కారులో డ్రైవర్ ఒకరే ఉన్నారా లేక మరికొందరు ఉన్నారా అనే విషయం నిర్ధారణ కాలేదు. ప్రమాద స్థలంలో లభించిన కారు నెంబర్ ప్లేట్ ఆధారంగా పోలీసులు కారు ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

# మీడియా ఎప్పుడూ ప్రజల పక్షమే

**పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని**

**ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో**

**సీనియర్ విలేకరి ఈనాడు ప్రసాద్‌కు ఘన సన్మానం**

**ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 03:**

ప్రజాస్వామ్య మనుగడకు నాలుగోవ స్తంభంగా నిలిచే పత్రికలు, మీడియాకు అందులో పనిచేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని ఆర్వీఎస్ సీవీఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, సీనియర్ నటుడు వంకాయలపాటి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఈనాడు దినపత్రికలో అత్యధిక కాలం పనిచేసి అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లటానికి దోహదపడ్డారని, ఇటీవల నటనలో రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి పురస్కారం కూడా అందుకున్నారని, అటువంటిని మహోన్నత వ్యక్తిని ఎంచుకొని సన్మానం చేయడం సముచిత నిర్ణయమన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధినిర్వహణ చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు. తీవ్రమైన ఒత్తిళ్ళ నడుమ విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టులకు స్వచ్ఛ అవసరమని తెలిపారు. మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని, ఆదే అత్యంత ప్రాధాన్యత అని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలపట్ల, సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించే జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనాడు ప్రసాద్ సుపరిచితుడైన ప్రసాద్‌ను సన్మానించుకోవడం తమకు గర్వంగా ఉందని, ఆయన మార్గదర్శకత్వంలో సూచనలు అందుకొని క్లబ్ సభ్యులు పయణించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు, క్లబ్ సభ్యులు కలిసి ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటటం జరిగింది .కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, కొండపాటి రమేష్, పెనుమల మనోహర్, మర్రిపూడి వాసు, నరసింహల శ్రీకాంత్, కొచ్చర్ల చందు, నాదెండ్ల సుందరబాబు, రావిపాటి రాజా, తదితరులు ఉన్నారు.









పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

### డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

## మంత్రి సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**వింజమూరు పెన్ పవర్ మే 3**



ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డయాలసిస్ యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ ప్రారంభించారు. ఇక ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, వింజమూరు పరిసర ప్రాంతాల్లో డయాలసిస్ పేషెంట్లు ఒక మంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి అవకాశాన్ని ప్రవేశ పెట్టడం ముఖ్యమంత్రికి ఎంతో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం చంద్రబాబు ముందుకు సాగిపోతున్నారని వారు తెలిపారు. జిల్లా డి సి హెచ్ ఎస్ మునికృష్ణ మరియు కావలి ఏరియా వైద్యశాల డాక్టర్ రోహిత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రాష్ట్రం లో 1.65 కోట్ల పేద,మధ్య

# తరగతి కుటుంబాలకు 25 లక్షల ఆరోగ్య బీమా

### మంత్రి సత్యకుమార్ యాదవ్.

**వెంకటాచలం, పొదలకూరు (పెన్ పవర్) మే 03**

రాష్ట్రంలోని కోటి 65 లక్షల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 25 లక్షల ఆరోగ్య భీమా అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కొద్ది రోజులలో ఇది అమలులోకి వస్తుందని ,ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య బీమా పథకం అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. శనివారం సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకల డయాలసిస్ సెంటర్ ను మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... దీనిద్వారా 1 కోటి 43 లక్షల పేద,22 లక్షల మధ్యతరగతి కుటుంబాలు లబ్ది పొందుతాయన్నారు.ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం 7 మాత్రమే ప్రారంభించిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మూడు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామని, కేవలం గత ప్రభుత్వంలో నాసిరకమైన మద్యం తాగటం వల్లనే కిడ్నీ , లివర్ కేసులు, నరాలకు సంబంధించిన కేసులు రెట్టింపైనట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడటంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాయన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన మెరుగైన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత పది నెలల్లో 4 లక్షల 95 వేల డయాలసిస్ చేసే సెషన్లు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఆరు లక్షల వరకు సెషన్లు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా స్టెమి కార్యక్రమం ద్వారా గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో అందించేందుకు 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈవిధంగా ఇప్పటివరకు 2800 మందికి ఇంజక్షన్లు అందించామని వారిలో కేవలం 12 మంది మాత్రమే చనిపోయారన్నారు . ఆ విధంగా 2788 మంది







ప్రాణాలను కాపాడామన్నారు . పేద ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు .అదేవిధంగా నాలుగు కోట్ల పది లక్షల మందికి ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు మూడు కోట్ల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లు పెట్టి ప్రత్యేక వైద్యుల ద్వారా చికిత్సలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను పేద ప్రజల ప్రాణం పోకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఐదు పడకల తో పాటు తమ సొంత నిధులతో మరో మూడు పడకలను ఏర్పాటు చేస్తున్న గొప్ప కార్యసాధకులు సోమిరెడ్డి గారని కొనియాడారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రభుత్వ వైద్య శాలకు వెళ్ళ వచ్చనే ధైర్యం వచ్చిందన్నారు. సదరన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఎముకలు కీళ్ల సంబంధించిన డాక్టర్ను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పొదలకూరు ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచాలని మంత్రికి విన్నవించారు. ప్రజా జీవితంలో గౌరవంగా బ్రతకాలని జిల్లా చరిత్రలో ద్వేషపూరిత రాజకీయాలకు తావు లేదన్నారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ మంత్రి ప్రజలకు సేవ చేయాలనే తపన గల వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ మునుస్వామి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర

### గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో భార్గవి



**సీతారామపురం పెన్ పవర్-మే 3**

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో గ్రీన్ అంబాసిడర్స్ ప్రతి ఇంటికి వెళ్తున్నారా లేదా అని శనివారం డిప్యూటీ ఎంపీడీవో భార్గవి తనిఖీ చేశారు ప్రజలకు ఐవిఆర్ ఎస్ కాల్స్ పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను ఆరుబయట వేయకూడదని ఇంటిలోని చెత్తను తడి చెత్తను పొడి చెత్త గాను గ్రీన్ అంబాసిడర్లకు అందజేయవలెనని గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైనికులే ఆదర్శంగా ఎన్ సి సి కేడేట్లు పయనించాలి

**వెంకటాచలం, (పెన్ పవర్) మే 03**





10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు క్యాంపు కమాండెంట్ గణేష్ గౌదంగవే సారథ్యంలో యన్ సి సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సరస్వతి నగర్ నందు గల అక్షర విద్యాలయ నందు గత ఆరు రోజులు నుంచి నిర్వహింపబడుతున్నది. ఈ క్యాంపులో శారీరక వ్యాయామం, యోగాసనాలు షిప్ మోడలింగ్,,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్ సి సి జనరల్, సోషల్ అవేర్నెస్,పేరెడ్ ట్రైనింగ్, రిగ్గింగ్,డిజాస్టర్ మేనేజ్ మెంట్, సీమాన్ షిప్,నేవల్ ఓరియంటేషన్,సీమాఫోర్, బోట్ వర్క్, యాంకర్ వర్క్,కమ్యూనికేషన్, లీడర్షిప్ తదితర విషయాలపై శిక్షణ నిచ్చారు.సోషల్ అవేర్నెస్, కమ్యూనిటి డెవలప్మెంట్, నేషనల్ ఇంటిగ్రేషన్ తదితర అంశాలపై ఉపన్యసించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం, ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ నెల్లూరు ఫైర్ మెన్ రాజేంద్ర ప్రసాద్, షేక్. ఏలియాజ్, కే. వెంకయ్య హోం గార్డులు, డ్రైవర్ రియాజ్ తదితరులు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా ఆ ప్రమాదాల నుంచి కాపాడుకోవాలి ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలి తదితర విషయాలపై ప్రయోగాత్మకంగా కేడేట్లకు అవగాహన కల్పించారు.అనంతరం క్యాంపు అడ్జటెంట్ గుండాల నరేంద్ర బాబు క్యాంపు కమాండెంట్ తరపున జ్ఞాపికలను అందించారు. గణేష్ గౌదం గవే మాట్లాడుతూ అగ్నిమాపక దళం ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు ఫైర్ మెన్లు వారి ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, ప్రజల ప్రాణాలను కాపాడడానికి వీరోచిత సేవలు అందిస్తారని అభినందించారు. అలాంటి నిస్వార్థ సేవలు చేయడానికి ఎన్ సి సి కేడేట్లు వారిని స్ఫూర్తి గా తీసుకుని ముందుకు రావాలని, మాతృ భూమి సేవలో తరించే సైనికులను ఆదర్శంగా తీసుకుని ఈదేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని కేడేట్లకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి రోజు సాయంత్రం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేడేట్లలోని అంతర్గత శక్తులను వెలికి తీసి వారి అభిరుచులను ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించిన వారిలో దాగున్నా సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టెంట్ మల్లికార్జున రెడ్డి,థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి,దివ్య, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఈశ్వర రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, వివిధ కళాశాలలు, పాఠశాలల ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది

### అల్లీ పురంకి మౌలిక వసతులు కల్పిస్తాం -మంత్రి సత్యకుమార్ యాదవ్

**వెంకటాచలం, (పెన్ పవర్) మే0 3**


రాష్ట్రంలో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను నిర్మించేందుకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లతో కలసి అల్లీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ...... అల్లీపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు 1 కోటీ 25 లక్షలు అవసరం అవుతాయని అంచనా వేశామని అన్నారు.తక్షణమే స్పందించి 30 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేసిన రాజ్యసభ సభ్యులు మస్తాన్ రావు ముందుకు వచ్చారని అందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.. శాఖపరమైన నిధులను జతచేసి అల్లీపురం పీహెచ్సీ కు మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్ల,సిబ్బంది కొరత తీవ్రంగా ఉందనీ ,దానిని తగ్గించడానికి పెద్దయెత్తున నియామకాలు చేపడుతున్నామన్నారు.. ఇటీవలే రాష్ట్రంలోని 17 టీచింగ్ హాస్పిటల్స్ ను సమీక్షించగా చాలా ఖాళీలను గుర్తించామన్నారు. సెకండరీ ఆరోగ్యంలో, టీచింగ్ హాస్పిటల్స్ లో ఖాళీలను భర్తీ చేయుటకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నియోజక వర్గంలో 100 నుండి 300 పడకలు కలిగిన ఆసుపత్రులకు పబ్లిక్,ప్రైవేట్ పార్టనర్ షిప్ లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటున్నామన్నారు.అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పి పి పి పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషలిస్ట్ ల నియామకం వాక్ ఇన్ ఇంటర్వ్యూ ల ద్వారా కూడా చేపట్టేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు.అదేవిధంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పది రకాల దీర్ఘ వ్యాధులను గుర్తించి వాటిని జిల్లాల వారీగా మ్యాపింగ్ చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తో అనుసంధానం చేసి సరైన చికిత్స విధానంను రూపొందిస్తామన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలను





ఆరోగ్యపరంగా సంరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి,డిఎంహెచ్వో డాక్టర్ సుజాత, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆహ్వాన పత్రికను భక్తులకు అందించిన ఆలయ కమిటీ సభ్యులు.




**కావలి పెన్ పవర్ మే 3**

కావలి పట్టణంలో మే మూడో తేదీన శృంగేరి పీఠాధిపతుల చేతుల మీదగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోవు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అమ్మవారి దేవస్థానానికి నగదు రూపేన, వస్తురూపణ విరాళాలు అందించిన దాతలకు శనివారం ఆహ్వాన పత్రికను ఆహ్వాన కమిటీ అందించారు. ఈ ఆహ్వాన పత్రికలను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కోశాధికారి నల్లూరు రోశయ్య దేవస్థానం ఉపకోశాధికారి అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో ఈ ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, జరగబోవు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ,ప్రసాదాలు స్వీకరించి వలసిందిగా భక్తులను కోరారు.

## మంత్రిని కలిసిన కూటమి నాయకులు




**ఉదయగిరి, పెన్ పవర్ మే 3**

ఈరోజు వింజమూరులో డయాలసిస్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి. వై సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా డయాలసిస్ హాస్పిటల్ ప్రారంభించారు ఈ ప్రారంభానికి శనివారం ఉదయం టిడిపి మరియు కూటమి నాయకులు మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో మంత్రిగారిని కలిసి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చింతల శ్రీనివాసులు. గాజులపల్లి చంద్రారెడ్డి. పసుపులేటి వికాస్ బాబు. జనసేన నాయకులు భోగినేని కాశీ రత్తయ్య గాంధీ. పాల్గొన్నారు తర్వాత టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## చైల్డ్ విత్అవుట్ ఆధార్ మరియు చైల్డ్ విత్అవుట్ బర్త్ సర్టిఫికెట్‌ల పై అవగాహన కార్యక్రమం

**సీతారామపురం పెన్ పవర్ -మే 3**

స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం ఉదయం మండల అభివృద్ధి అధికారి మరియు శ్రీయుత డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన మహిళా పోలీసులకు మరియు అంగన్వాడి టీచర్లకు చైల్డ్ విత్అవుట్ ఆధార్ చైల్డ్ విత్అవుట్ బర్త్ సర్టిఫికెట్ సర్వేల మీద అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ ఎవరైనా ఆధార్ బర్త్ సర్టిఫికెట్లు లేని ఎడల ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా చేసుకోవాలని సూచించారు. తర్వాత భార్గవి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మండలంలోని వ్యక్తి గ్రామంలో వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ఆధార్ నమోదు ప్రక్రియ జరిపించాలని కోరారు కార్యక్రమంలో మహిళా పోలీసులు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పోస్టర్ ఆవిష్కరణ

## భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష









**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 3**

వలేటివారిపాలెం మండలం అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి జయంతి ఈనెల 17వ తేదీన జరుగనుంది . ఈ సందర్భంగా శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పోస్టర్ ను ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు, మరియు సిబ్బంది తో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 1982వ 10వ తరగతి బ్యాచ్ మిత్రులు చెందిన అందజేసిన మంచినీటి శీతలీకరణ యంత్రాన్ని ప్రారంభించార. అనంతరం దేవస్థాన కొండపై కేశ ఖండన శాల, అన్నదానప్రసాద కేంద్రాలను సందర్శించి భక్తులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు మరియు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులు ఆదేశించారు. కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మన్నం కృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, తలతోటి మస్తాన్ మరియు 1982 జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 10 తరగతి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నడవడిక, అలవాట్లపై పై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

**పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చిన తరువాత కొద్దిసేపు తమ పిల్లలతో ముచ్చటించాలి**

**ఆరోజు పాఠశాలలో జరిగిన విశేషాలు ఇతర విశేషాలు అడిగి తెలుసుకోవాలి.**

**అవసరానికి మించి ప్యాకెట్ మనీ ఇవ్వరాదు.**

**చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.**

**విద్యార్థుల తల్లిదండ్రులకు కొమరోలు ఎస్సై నాగరాజు హితవు.**

**కొమరోలు పెన్ పవర్ మే 3**

విద్యార్థుల నడవడిక వారి ప్రవర్తన వారి అలవాట్ల పై తల్లిదండ్రులు దృష్టి సారిస్తూ ఉండాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. కొమరోలు లోని మండల పరిషత్ సమావేశపు హాలులో శనివారం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు కొమరోలు మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య అభినందన సభ ఏర్పాటుచేసి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శాలువాలతో సన్మానించి, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆ కార్యక్రమానికి కొనుగోలు ఎస్సై నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ చిన్నారుల నడవడిక ,ప్రవర్తనపై అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉదయం ఇంటి నుంచి బయలుదేరి పాఠశాలకు కళాశాలలకు వెళ్లిన చిన్నారులు సాయంత్రం ఇంటికి చేరగానే వారితో కొద్దిసేపు ముచ్చటించాలని, పాఠశాలలో కళాశాలలో జరిగిన విశేషాలు, రాకపోకల సందర్భంగా ఎదురైన కష్టానష్టాలు ,తోటి స్నేహితుల వివరాలను అడిగి తెలుసుకోవాలని ఆయన కోరారు. దీనితో చిన్నారులు తల్లిదండ్రుల మధ్య స్నేహ సంబంధం ఏర్పడుతుందని, తద్వారా విద్యార్థుల ప్రవర్తనను, అలవాట్లను అంచనా వేయవచ్చు అని తెలిపారు. అంతేకాక తమ నడవడిక ప్రవర్తన అలవాట్ల గురించి తల్లిదండ్రులు తెలుసుకుంటున్నారని విద్యార్థులలో కొంత భయం ఏర్పడి, వారు చెడు అలవాట్లకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అంతేకాక పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు అవసరానికి మించి ప్యాకెట్ మినీ ఇవ్వవద్దని ఆయన సూచించారు. ప్యాకెట్ మనీ ఇచ్చే ముందు అది ఎందుకు వినియోగిస్తారో, పూర్తి వివరాలు సేకరించాలన్నారు. చాలామంది విద్యార్థులు తల్లిదండ్రులకు అబద్ధాలు చెప్పి ఎక్కువ మొత్తంలో ప్యాకెట్



మనీ తీసుకొని వాటిని చెడు అలవాట్లకు వినియోగిస్తారని, అందువల్ల తల్లిదండ్రులు ప్యాకెట్ ఇచ్చే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచుగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి తమ బాల బాలికల ప్రవర్తన, క్రమశిక్షణ ,విద్య, తదితర వాటిని ఉపాధ్యాయులు, అధ్యాపకులతో అడిగి తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల దశలు ఎంతో కీలకమైనవని, విద్యార్థి అభివృద్ధి పథంలో పయనించాలన్న తిరోగమన పదంలో పయనించాలన్న ఆ వయస్సు అతి ముఖ్యమైనది అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని, తద్వారా జరిగే ప్రమాదాలకు తల్లిదండ్రులను కూడా బాధ్యులను చేసి కేసులు నమోదు చేయవలసి వస్తుందని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య, తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి, కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య ,మార్కాపురం రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారి అమరేశ్వరరావు, కొమరోలు ఎంఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్, మే 3**

ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలో శనివారం నాడు జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు 49 వేల కోట్ల పనులతో అమరావతికి పునరుజ్జీవనం చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మేధాశక్తితో అమరావతి నగరాన్ని ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో ఉండే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి చెప్పారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు కూడా పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన

# నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయం..

**గిద్దలూరు పెన్ పవర్ మే 3**

నలమల్ల కీకారణ్యంలో వెలసిన ఈ ప్రాంత వాసుల కొంగుబంగారం , ఈ ప్రాంత వాసుల ఇలవేలుపు నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. సాధారణ శనివారాల్లో దైవ దర్శనానికి వచ్చే భక్తుల కంటే ఈ శనివారం ఎక్కువ మంది భక్తుల రాకతో ఆలయం కిట కిటలాడింది నలమల్ల గోవిందా నామస్మరణలతో , భాజభజంత్రీల మోతలతో మార్మోగింది. స్వామి వారి తిరుణాల మహోత్సవ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఇంతటి స్థాయిలో భక్తులు రావడం ఇదే మొదటి వారం అని ఆలయ అర్చకులు వెల్లడించారు. ఎండల తీవ్రతను సైతం లెక్క చేయక భక్తులు ఆలయానికి వచ్చారని దేవస్థానం అధికారులు వెల్లడించారు. ఇదే ప్రాంగణంలో లక్ష్మమ్మ పేట వద్ద వెలసిన నెమలిగుండ్ల రంగడి దేవేరి లక్ష్మమ్మ ను కూడా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా రంగస్వామి సేవను నిర్వహించారు.



వారు అగ్నితో చేసే విన్యాసాలు భక్తులను అబ్బురపరచాయి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావటంతో ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ధాన్యం తూకాల్లో మోసాలను అరికట్టాలి : ఏపీ రైతు సంఘం

**పెనుమంట్ర,పెన్ పవర్, మే-03:**మండలంలోని జుత్తిగ రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం తూకాల్లో మోసాలు అరికట్టాలని, వెంటనే గోనెసంచులు ఇవ్వాలని ఏపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతుసేవా కేంద్రానికి తాళం వేసి ధర్నా చేశారు. దీంతో సంఘటనా స్థలానికి తహశీల్దార్ రవికుమార్, ఏఒ జ్యోషిల వచ్చి కౌలురైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు అధికారులతో మాట్లాడుతూ ఒకప్రక్క వాతావరణం బాగోలేదని దీంతో రైతులు ధాన్యం మాసూలు చేసి ఆందోళనతో రోజులు తరబడి సంచికోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సంచి సమస్యపై రైతుసేవా అధికారులతో కౌలురైతులు మాట్లాడుతుంటే సమాధానం చెప్పడం లేదని అన్నారు. పీఆర్ 126 రకం మీరు బయటకు అమ్మేసికోండని చెప్పడం దారుణమన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ ధాన్యం తూకాల్లో సంచికి అదనంగా ధాన్యం తూయడం, తేమశాతం, నూకశాతం పేరుతో దోచుకుంటూ మిల్లర్లు వేలాది రూపాయలు కట్టించు కుంటున్నారని ఆరోపించారు.

జుత్తి గ గ్రామానికి చెందిన పోతంశెట్టి సాయిరెడ్డి, ద్వారంపూడి రామిరెడ్డి, గుత్తుల నర్సింమూర్తి, వీరవల్లి రాంబాబు, తుపాకుల సోమయ్య అనే రైతులు 40 కేజీల సారమూటలు 574 లంకలకోడేరు లోని సాయిపవన్ మోడరన్ రైస్ మిల్లుకి తీసుకెళ్ళారన్నారు. రైతులు సంచికి అదనంగా 600 గ్రాములు చొప్పున 574 ముటలకు 3 క్వింటాల 50 కేజీలు తీసుకెళ్ళారన్నారు. తరుగు పేరుతో మిల్లరు 4000/- రూపాయలు, ధాన్యం నూక అయిపోతుందని 13000/- రూపాయలు కట్టించు కున్నారని




ఆవేదన వ్యక్తంచేశారు. ఈసమస్యను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్తె డబ్బులు కట్టేశాక మేమేమీ చేయలేమని చెప్పడం దారుణమన్నారు. జిల్లా అంతా ఇదే పరిస్థితి ఉందని జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. తక్షణం మిల్లర్ల దోపిడిని ఆపాలని పూర్తి స్థాయిలో సంచులు ఇచ్చి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు, రైతులు గుత్తుల వెంకటేశ్వరరావు, బొక్కా రాము,కర్రి వెంకటరెడ్డి, గొలుగూరి భాస్కర్ రెడ్డి, కదలి బాలకృష్ణ, సత్తు మల్లేశ్వర రెడ్డి, గుత్తుల పురుషోత్తం, కర్రి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నామినేషన్లు





**పెద్దాపురం, పెన్ పవర్, మే 3 :** పెద్దాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. 2025-26 సంవత్సరానికి సంబంధించి బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు సారా మురళీ శ్రీనివాస్, వందే విజయరాజ్ కుమార్, డాక్టర్ కె.ఎస్.నాయుడు తెలిపారు. అధ్యక్ష పదవికి వేదుల సుబ్రహ్మణ్యం (మణి), తటవర్తి సత్యనారాయణ, అలాగే లైబ్రరీ సెక్రటరీ పదవికి కొండ్రు సతీష్ లు శనివారం నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# టిడిపి కరిచర్ల గూడెం గ్రామ అధ్యక్షులుగా భాష



**గోపాలపురం, పెన్ పవర్, మే 3.** టిడిపి కరిచర్ల గూడెం గ్రామం పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు మక్బూల్ భాష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ కమిటీ ఎన్నిక లు మండల సమన్వయ కమిటీ సభ్యులు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా మక్బూల్ బాషా, ఉపాధ్యక్షులుగా గాలింగి సుబ్బారావు, కార్యదర్శిగా అని శెట్టి సత్తిబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్లమూడి సత్యనారాయణ, మాజీ తెలుగు యువత అనిశెట్టి త్రిమూర్తులు, వేముల మంగరాజు తదితరులు పాల్గొన్నారు

# శివాలయం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు

**కోరుకొండ, పెన్ పవర్,మేం 03 :** మండలంలోని దోసకాయలపల్లి గ్రామంలో శనివారం ఘనంగా జరిగిన శ్రీ పర్వత వర్ధని సహిత ఉమా రామలింగేశ్వర స్వామి వారి శంఖుస్థాపన కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ గారిని వేద పండితులు మంత్రోత్సారణతో ఘన స్వాగతం పలికారు .అనంతరం వేద మంత్రాల నడుమ కొబ్బరి కాయ కొట్టారు. ఇకపై గ్రామ ప్రజలకు శ్రీ పర్వత వర్ధని సహిత ఉమా రామలింగేశ్వర స్వామి వారు తోడుగా ఉంటూ గ్రామ ప్రజలంతా నిత్యం సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఉంటారని బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, ,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి రాజేష్ చౌదరికి ఎన్టీఆర్ కీర్తి పురస్కారం

**ఆలమూరు, పెన్ పవర్,మే03:**డా.ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల సందర్భంగా డా. ఎన్టీఆర్ కీర్తి పురస్కారాల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామానికి చెందిన రెడ్డి రాజేష్ చౌదరి కి ఎన్టీఆర్ కీర్తి పురస్కారం లభించింది. పాన్ ఇండియా, ఫిలంత్రోపిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సేవా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొంటున్న వారి సేవలకు గుర్తింపుగా డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారాల శనివారం విజయవాడలో నిర్వహించారు. డాక్టర్ ఎన్టీఆర్ విగ్రహంతో పాటు ప్రతి ఏడాది జయంతి, వర్ధంతి కార్యక్రమాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్టీఆర్ అభిమానిగా గుర్తింపు పొందిన గుమ్మిలేరుకు చెందిన రెడ్డి రాజేష్ చౌదరిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డును శాసనసభ్యుడు మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా సత్కరించి ఎన్టీఆర్ కీర్తి పురస్కారం జ్ఞాపికను రాజేష్ కు అందజేశారు. ఎన్టీఆర్ కీర్తి



పురస్కారం అందుకున్న రెడ్డి రాజేష్ ను గుమ్మిలేరు కాకతీయ యుత్ నాయకులు గుణ్ణం శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, రెడ్డి రుద్రయ్య చౌదరి, యాదగిని సతీష్, ముత్యాల శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శాంతి రథం బహుకరించిన సాయన సుబ్బారావు





**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 3:**మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రా రెడ్డి ఆశయాల మేరకు, తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మానవతా శాంతి రథం శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగిందని సంస్థ జిల్లా ఎమర్జెన్సీ విభాగం సభ్యులు తెలిపారు. మార్చి నెలవారి సమావేశంలో చెప్పినట్లుగా, మండలంలోని కొన్ని గ్రామాల సభ్యుల కోరిక మేరకు, సాయన అబ్బాయి, నాగరత్నం దంపతుల జ్ఞాపకార్థంగా కుమారుడైన సాయన సుబ్బారావు, లక్ష్మీ తులసి దంపతులు 2 లక్షల 50 వేల రూపాయలు విలువల చేసే శాంతి రథం సంస్థకు బహుకరించి, శాంతి రథం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ శాంతి రథాన్ని మానవత విశిష్టత దాత దుగ్గిరాల సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో

వేగేశ్వరపురం గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు, బల్లిపాడు మాజీ సర్పంచ్ ఆత్కూరి రాంబాబు, సంస్థ సభ్యులు తిగిరిపల్లి చిన్న దోశయ్య,

వల్లభని వీర్రాజు, మద్దుకూరి శంకర్, మానవత సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన జగ్గంపేట వైసీపీ ఇంచార్జి తోట నరసింహం



**గోకవరం, పెన్ పవర్,మే 03 :** మాజీ మంత్రి,జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తోట నరసింహం గోకవరం మండలంలోని పలువురిని పరామర్శించారు.తిరుమలాయపాలెం ఉప సర్పంచ్ దాకారపు దుర్గా ప్రసాద్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు.వారిని పరమర్శించిన తోట నరసింహం ధైర్యం చెప్పి అండగా ఉంటానని,అధైర్యపడవద్దని చెప్పారు.అనంతరం అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు షేక్ హుస్సేన్ కు బైపాస్ హార్ట్ సర్జరీ జరిగి అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం ఇటీవల పాము కాటుకుగురై స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల ఎస్సీ సెల్ కన్వీనర్ బిజ్జి రాజును తోటనరసింహం పరామర్శించి ఆరోగ్య విషయం వాకబు చేసి ధైర్యం చెప్పారు.అనంతరం పితృవియోగం చెందిన నియోజకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ యస్.యస్. అలీషా ను వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.కార్యక్రమంలో దాసరి చినబాబు, ఉభయ గోదావరి జిల్లాల యస్సీసెల్ జోనల్ ఇంచార్జి , నియోజకవర్గ లీగల్ సెల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు,నాయకులు సుంకర వీరబాబు,సుంకర రమణ, సమ్మిటి నాని, ఇజ్జిన కిరణ్ కుమార్,టౌన్ కన్వీనర్ బాడితబోయిన చిన్నా, దంగేటి వెంకటరత్నం, నరాలశెట్టి నరసయ్య,బత్తుల వెంకట రామ కృష్ణ,బొర్రా శేఖర్, నందూరి బుజ్జి , రామకుర్తి మూర్తి,తోట బాబ్జి,కృష్ణార్జున తదితరులు ఉన్నారు.

# సిటీ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో హెల్మెట్,సీట్ బెల్ట్ వాడకంపై అవగాహన

**కాకినాడ.పెన్ పవర్ మే 3 :**కాకినాడ ట్రాఫిక్-1 సిఐ.ఎన్ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలసి కల్పనా సెంటర్ నందు వాహనదారులకు , ట్రాఫిక్ నియమ నిబంధనలపైన కొత్త ట్రాఫిక్ జరిమానాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగాహెల్మెట్,సీట్ బెల్ట్ వాడకంపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ రమేష్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ప్రయాణం చేయకూడదని, త్రాగి డ్రైవింగ్ చేయడం నేరమని, వాహనదారులు హెల్మెట్ సీటు బెల్టులు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు అదేవిధంగా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారిపై ఎం వి యాక్ట్ చట్ట ప్రకారం భారీ జరిమానాలు విధించ బడతాయని పలు సూచనలు చేశారు.




# కంబాల ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ



**గోకవరం ,పెన్ పవర్,మే 03:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. గోకవరంతో పాటు చుట్టు పక్కల వందలాది గ్రామాలలోని, వేలాది మందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందిస్తున్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం అయన చేసే అనేక దానధర్మాల కార్యక్రమంలో ముఖ్యమైనది బియ్యం పంపిణీ కార్యక్రమం. ఆకలితో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే ఉద్దేశంతో ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు చేపట్టారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాలలోని నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల వారి కుటుంబ సంఖ్యను బట్టి 10, 15, 20 కేజీల చొప్పున బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత కొంత కాలంగా ప్రతి నెల దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. మే నెలకు సంబంధించి 150 మంది పేదలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది శనివారం బియ్యం బస్తాలను పంపిణీ చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 12వ అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ పోటీలు





**కాకినాడ.పెన్ పవర్ మే 3 :**12 వ అంతర్ జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలు అట్టహాసంగా కాకినాడ రూరల్ సూర్యారావు పేట ఎన్టీఆర్ బీచ్ లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి.ఈ బీచ్ కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ , కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నాయకులు హాజరయ్యారు.ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారుల చే నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ చే వందనం స్వీకరించారు.అనంతరం శాసనసభ్యులు పంతం నానాజీ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ఈ అంతర్ జిల్లా ల పోటీల్లో ఉమ్మడి 13 జిల్లాల నుండి 13 జట్లు పాల్గొన్నాయని ఈ పోటీల్లో విజేతలు అయిన క్రీడాకారులు మచిలీపట్నం లో జరిగే జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా స్థాయి అధికారులు, కూటమి నాయకులు, క్రీడా అభిమానులు, ప్రజలు,పెద్దలు,జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగ సాధనే అత్యుత్తమం

- శ్రీ సద్గురు సచ్చిదానంద యోగి
- యూత్ రెడ్ క్రాస్ శిబిరంలో వాలంటీర్లకు యోగా శిక్షణ



**కాకినాడ.పెన్ పవర్ మే 3 :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ మరియు కాకినాడ శాఖ వారిచే యూత్ రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరంలో రెండవ రోజు విద్యార్థులకు యోగశిక్షణ, ప్రథమ చికిత్స, విపత్తు నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సులో రెండవ రోజు ఉదయం విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆది గురు యోగ పీఠం యోగా గురువులు శ్రీ సద్గురు సచ్చిదానంద యోగి మాట్లాడుతూ మానసిక,శారీరక, దృష్టి సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని అన్నారు. విద్యార్థుల లక్ష్యసాధనకు యోగ సాధనే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికి యోగ తన దినచర్యలో భాగం కావాలని, సరైన జీవన మార్గం ఎంచుకోవాలని, యోగా చేయడం వలన రోగాలను దూరం చేయవచ్చని తెలిపారు. ఓంకారంతో యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి సూక్ష్మ వ్యాయామాలను, ప్రాణయమాలను తెలిపారు. రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్, యోగా శిక్షకులు టి.తేజేశ్వరరావు విద్యార్థులచే ఏకాగ్రతకు సంబంధించిన యోగాసనాలు,సూర్య నమస్కారాలు, ధ్యానము అంటే అంశాలు ఈ శిక్షణలో ఉంటాయని అన్నారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ స్టేట్ చైర్మన్ వై డి రామారావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రథమ చికిత్స, సిపిఆర్ ల పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరాసర శిక్షణను ఇచ్చారు.మధ్యాహ్నం కార్యక్రమాలలో విపత్తు నిర్వహణపై సిహెచ్ సత్యనారాయణ, జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి సుబ్బారావు గారి ఆదేశాల మేరకు సాలిపేట అగ్నిమాపక కార్యాలయం నుండి లీడింగ్ ఫైర్ మెన్ బి పింగల్ రావు, ఫైర్ మెన్

ఎం నరేష్ అగ్ని ప్రమాదాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణను ఇచ్చారు.ఈ శిబిరానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందిస్తున్న శిక్షకులకు రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, కాకినాడ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ , ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె కరుణ, నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కోఆర్డినేటర్లు ఎస్ దుర్గా దేవి, ఎస్ సత్యనారాయణ,ఎస్ మల్లేశ్వరరావు, వి చిరంజీవి, వి నాగరాజువాలంటీర్లు పాల్గొన్నారు.

## గ్రామాలకు మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యం



**ఆలమూరు, పెన్ పవర్, మే03:**నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని మడికి గ్రామానికి రూ.1.14 కోట్ల నిధులు నాబార్డు నుంచి ప్రభుత్వం మంజూరు చేసినట్టు శనివారం ఆయన తెలిపారు. ఎంతో కాలంగా వెనుకబడిన మడికి నుండి మడికి శివారు చిలకలపాడు గ్రామం వరకూ రోడ్డు నిర్మాణం చేపడతారని వివరించారు. అలాగే అత్యవసరమైన కొన్ని గ్రామాల్లోని నూతన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. మంజూరైన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఎంఎల్ఎ విలేకరులకు తెలిపారు. అలాగే వాటికి నిధుల మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఎ సత్యానందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు డిసి అధ్యక్షులు, టిడిపి మండల అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, మాజీ సొసైటీ ఛైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# కిషోర్ బాలికలు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.





**కిర్లంపూడి, పెన్ పవర్,మే 3:** ప్రభుత్వం కిశోర వికాసం పేరుతో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలను కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి ఎస్సై, జి. సతీష్ పిలుపునిచ్చారు.జగ్గంపేట ఐసీడీస్, సిడిపిఓ, ఎం పూర్ణిమ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కిర్లంపూడి సత్యదేవా కల్యాణ మండపంలో కిశోరి వికాసం వేసవి శిక్షణా శిబిరాలు మే 02.నుండి జూన్ 10. వరకు గ్రామస్థాయిలో ఏర్పాటు చేశారు.శనివారం ఐసీడీస్ సిడిపిఓ ఎం పూర్ణిమ . అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కిర్లంపూడి ఎస్సై, జి సతీష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై, జి సతీష్ పిల్లల సంరక్షణ, అక్రమ రవాణా, పోక్సో చట్టం,

బాల్య వివాహాల నిషేధ చట్టం, ఆత్మ రక్షణ, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కాకుండా, తల్లులు సెల్ వినియోగం తగ్గించి పిల్లలతో కొంత సమయాన్ని గడపడమే కాకుండా, క్రీడలు అందించాలని అన్నారు. గ్రామస్థాయిలో మీటింగ్ లు ఏర్పాటు చేసినప్పుడు ప్రతి ఒక్కరినీ మీటింగ్ కు హాజరయ్యేలా చూడాలన్నారు. వారందరికీ ఈ మీటింగ్ లో చెప్పిన అంశాలు తెలియజేయాలని. బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు అందరికి అవగాహన కల్పించాలన్నారు. మీ ప్రయాణం లో ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా, మీ నేస్తం 112, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ 1098 కాల్ చేయాలని తెలియజేసారు. డాక్టర్ హేమంజలి మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా పోలీసులు కీలకపాత్ర వహించి కిశోరి బాలికలకు ట్రైనింగ్ సమయంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఇద్దరూ కలసి యుక్త వయస్సులో పిల్లల్లో వచ్చే శారీరక మార్పులు, రక్త హీనత గుర్తించి తెలియజేయాలన్నారు. 18 సం. లు లోపు పెళ్లి చేస్తే డెలివరీ సమయంలో తల్లికి బిడ్డకు ప్రమాదం అని చెప్పి, అన్ని విషయాలు ఈ నెలలో జరిగే 12 సెషన్స్ లో ప్రతి అంశాన్ని చర్చించడమే కాకుండా బాలికలకు ఆరోగ్యం పై మంచి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ, టి జోషప్,వెలుగు, ఎపిఎం, శరకణం వేదకుమారి గారు, డిప్యుటీ ఎంపీడీఓ, సూపర్వైజర్లు సునీత, బుసమ్మా,కరిమున్నిసా,మహిళా పోలీసులు, ఎ ఎన్ ఎం లు, ఆశ, అంగన్వాడీ టీచర్లు, వి ఒ ఎ లు, కిశోరి బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు

# భక్తులతో పులకించిన వెంకన్న ఆలయం



ఏడువారాల వెంకన్న కు ఏడు ప్రదక్షిణాలు నిర్వహించిన భక్తులు







**ఆత్రేయపురం పెన్ పవర్ మే 3:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభూ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నకు ఏడు ప్రదక్షిణాలు నిర్వహించిన స్వామివారిని దర్శించుకున్న భక్తులు, శనివారం వేకువ జామున స్వామివారి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ, అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి హారతితో భక్తులకు దర్శనం కల్పించారు. దూర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులు గౌతమీ గోదావరి నదిలో తల స్నానాలను ఆచరించి స్వామివారికి తల నీలాలు నిచ్చే భక్తులు స్వామివారి సమర్పించుకుని ముక్కుని తీర్చుకుంటున్నారు. తెల్లవారుజామున స్వామివారికి దర్శించుకున్న భక్తులు . ఏడు వారాల నోము నోసుకొనే భక్తులు ఆలయ మాడవీధులు ఏడు ప్రదక్షిణాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి వసంత మండపంలో అష్టోత్తర పూజ నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనములు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు . స్వామి వారి పై అమితమైన భక్తిని సాటుకున తాడేపల్లిగూడెం కి చెందిన జి జగదీష్ పరివారి కుటుంబ సభ్యులు ఆ ఏడు వారాల చందన వెంకన్నకు 250 గ్రాముల వెండి కిరీటాన్ని స్వామివారికి సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఏడువారాల వెంకన్న దర్శనానికి వచ్చిన భక్తులు ఆలయ సన్నిధిలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. శనివారం చందన స్వరూపుడు దర్శనానికి వచ్చిన భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలు 47,59,517రూ విరాళం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ తెలిపారు.

# ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక.





**కె గంగవరం పెన్ పవర్ మే3:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గాన్ని రామచంద్రపురం లో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలకు సంబంధించి నూతన కార్యవర్గాల ఎన్నిక జరిగింది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కే స్వాతి ప్రసాద్ అధ్యక్షత వహించారు.రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ఐ జె యు కార్యదర్శి సోమ సుందర్,రాష్ట్ర నాయకులు మండేలా శ్రీరామూర్తి,ఐజేయు సభ్యులు సయ్యద్ హుస్సేన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.అధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్ (బాబీ), ఉపాధ్యక్షులుగా బోడపాటి వరప్రసాద్, కోసూరి అప్పారావు,లంకలపల్లి ఫణి కుమార్ ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా కాటే భీమశంకరం, కోశాధికారిగా ఎం.వి అబ్బాస్, సహాయ కార్యదర్శి లు గా ఎన్వి దుర్గాప్రసాద్, దొరబాబు, డి రాఘవేంద్ర నాయుడు, ముదునూరి శ్రీనివాసులు ఎన్నిక కాగా కార్యనిర్వాహక కార్యదర్శిగా పెరవలి వెంకటేశ్వరరావు, ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ఆకుల సత్యనారాయణ,కే వి వి సత్యనారాయణ,పి ఈశ్వరరావు, టి నాయుడు, కోళ్ల దుర్గాప్రసాద్ ,సిహెచ్ మధు కుమార్, చెల్లె లక్ష్మీనారాయణ, కె వీరభద్రరావు, కొండేటి గంగాధర్, గుర్రం గంగాధర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా కేబి ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి మణికంఠ, ఉపాధ్యక్షులుగా గుటం శ్రీనివాసరావు, ట్రెజరర్ గా పి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శిగా కుడిపూడి రమేష్, ఉండమట్ల దుర్గాప్రసాద్ ,ఏవి రమేష్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గంపల పృథ్వీరాజ్, కుదిపూడి గణపతి, సంసాని మురళి, దేగల బాబి, నామాడి శివాజీ, ఎం వరప్రసాద్, డి.పాపారావు, ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు, ఎండి గౌస్ మొహిద్దీన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే నాయకులు అభినందించారు. ఎన్నికల అధికారిగా ఐజేయూ సభ్యులు సయ్యద్ హుస్సేన్ వ్యవహరించారు.

# ఇంటింటి సర్వే వేగవంతం కావాలి-ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్పిఓ రాజు.





**ఆలమూరు, పెన్ పవర్,మే03:**ఇంటింటి సర్వే పనులు వేగవంతం కావాలని ఇన్చార్జి డిఎల్పిఓ, ఎంపీడీవో ఐ.రాజు అన్నారు. మండలంలోని బడుగువానిలంక గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను ఆయన కోరారు. అలాగే పారిశుద్ధ్య పనుల్లో భాగంగా సిబ్బందికి చెత్త నుండి సంపద తయారీపై ఇప్పటికే శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త సేకరించే విధానాన్ని మండలంలో గల ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు. అలాగే సేకరించిన చెత్త నుండి సంపద ఏ విధంగా తయారు చేయాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ మండల పరిధి అన్ని గ్రామాల పంచాయతీల సిబ్బందికి ఇచ్చామన్నారు. దీనిని వలన గ్రామంలో పరిశుభ్రతతో పాటు పంచాయతీలకు ఆదాయం కూడా సమకూరుతుందని ఆయన వివరించారు. అనంతరం ఎస్ డబ్ల్యూ సి షెడ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చింతా వెంకట రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


# ఇక చకచకా అమరావతి పనులు

**విజయవాడ, మే 3 పెన్ పవర్:**
ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యత, ప్రత్యేకత, నిర్మాణంపై సాక్షాత్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కీలక వ్యాఖ్యలివి. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలతో ఏపీకి ఒక భరోసా, రాజధాని కల సాకారమైందన్న ఒక నమ్మకం కలిగినట్లు అయింది. రాజదాని అమరావతి నిర్మాణాన్ని మనం చెయ్యాలి మనమే చెయ్యాలని మోదీ నొక్కిమరీ చెప్పారు. అంటే ఏపీలో ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పాడ్డాయి.కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంది. దీంతో రాజధాని నిర్మాణానికి పూచికపుల్లంతా అడ్డుకూడా రాదనేది మోదీ మాటలను బట్టి అర్ధం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులిచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కావాల్సిందల్లా రాజధాని నిర్మాణం..అదీ కేంద్రం సహకారంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని మోదీ స్పష్టంగా చెప్పకనే చెప్పారన్నారు.వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్నట్లుగా%ౌ%కేంద్రంలో మోదీ సర్కార్ ఉండడంతో ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఎవరూ అడ్డుపడరని..ఏదీ అడ్డు రాదని%ౌ%చక చకా రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించుకోవాలని ఫుల్ పవర్స్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావడంతో అమరావతి నిర్మాణానికి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మూడు రాజధానుల అంశాన్ని జగన్ తెరపైకి తేవడంతో అప్పటివరకున్న అమరావతి తెరమరుగైంది.సీన్ కట్ చేస్తే ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో రాజధాని అమరావతిపై ఐదుకోట్ల ఆంధ్రుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. మరోసారి ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించడంతో..ఐదు కోట్ల ఆంధ్రులు కన్న కలలు ఎట్టకేలకు సాకారం కాబోతున్నాయి. ఉమ్మడి ఏపీ విభజన తర్వాత ఇన్నాళ్లూ రాజధాని లేని



రాష్ట్రంగా ఉన్న ఏపీకి ఇప్పుడొక రాజధాని అనేది ఖరారైంది. దీంతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి తిరిగి పురుడు పోసుకుంది. అనేక సవాళ్లు, పోరాటాల మధ్య అమరావతి పునరుజ్జీవం పొందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రాజధాని అమరావతి బాటలు వేయనుంది.ప్రధాని మోదీ రాకతో అమరావతి 2.0 మొదలైంది. ఏపీ రాష్ట్రంలో నవశకం మొదలైందనే చెప్పాలి. అమరావతి నిర్మాణ పనులను ఏకకాలంలో చేపట్టేలా దాదాపు 77,250 కోట్లతో అంచనాలు సిద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. ఇదే క్రమంలో 49వేల కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లను ఖరారు చేసింది. దీంతో రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ వీలైనంత తొందరగా పని పూర్తి చేయాలని ఫిక్సయ్యింది.ఇదే సమయంలో రాజధాని అమరావతికి రైలు సౌకర్యం కల్పించేందుకు రైల్వే బోర్డు కూడా అంగీకారం తెలుపుతూ 2వేల 47కోట్లను మంజూరు చేసింది. ఎర్రుపాలెం-నంబూర్ మధ్య 56.53 కి.మీ. మేర రైల్వే లైన్ రానుంది. అదేవిధంగా 189.4 కి.మీ. పొడవున అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ను 16,310 కోట్లతో చేపట్టేందుకు కేంద్రం ఆమోదించింది. దీనికి సంబంధించిన ఖర్చును భరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది.మొత్తానికి కేంద్రం సహకారంతో అమరావతి నిర్మాణ పనులు చకచకా సాగిపోనున్నాయి. దీంతో ఏపీ రాజధాని అమరావతి కల అతి త్వరలోనే సాకారం కాబోతుంది. మరో మూడు, మూడున్నరేళ్లలో అమరావతి ఓ అందమైన రూపాన్ని సంతరించుకోనుంది. దీని కోసం ఐదు కోట్ల ఆంధ్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# అమరావతిపైనే బాబు కోటి ఆశలు



**విజయవాడ, మే 3, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధానికి మరి కొద్ది క్షణాల్లో శంకుస్థాపన జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వచ్చి మరీ పాల్గొంటున్నారు. ముందుగా సేకరించిన 33 వేల ఎకరాలకు తోడు మరో 44 వేల ఎకరాలను సేకరించి దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. విమర్శలను సయితం పక్కన పెట్టి రాజధాని నిర్మాణం పూర్తయితే వచ్చేకిక్కు కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. తాను హైదరాబాద్ లో సైబరాబాద్ ను డెవలెప్ చేసినప్పుడు వచ్చిన ఇమేజ్ కు మించి అమరావతి నిర్మాణంతో రావాలని నాయుడుగారు భావిస్తున్నారు. అందుకోసం లక్షల కోట్ల రూపాయలను వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.
తొలిదశలోనే దాదాపు నలభై మూడు వేల కోట్ల రూపాయల విలువైన పనులకు నేడు శంకుస్థాపన జరగుతుంది. ఇంకా రాజధాని ప్రాంతంలో నవనగరాల నిర్మాణంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తే చాలు ఇక తన జీవితం చరితార్థమవుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే వందలకోట్ల రూపాయలు వెచ్చించి ఇంత ఆర్భాటంగా చంద్రబాబు నాయుడుఅమరావతి రాజధాని పనులకు శంకుస్థాపన మళ్లీ చేయనున్నారు. దీనికి రీ లాంచింగ్ అని పేరు పెట్టినా అమరావతికి హైప్ తెచ్చేందుకే మరోసారి శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నది వాస్తవం. . దాదాపు డెబ్బయి ఏడు ఎకరాలు ఒక్క రాజధానిలో ఉండటంతో పాటు విజయవాడ, గుంటూరు నగరాలను కలిపితే ఇక ఏపీకి తిరుగుండదని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అప్పుడు పెట్టుబడుల కోసం తాము కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదని, వాటంతట అవే వచ్చిపడతాయన్న నమ్మకంతో ఏపీ సీఎం ఉన్నారు. మరోవైపు వీలయినంత త్వరగా కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా ఏర్పాటు చేసే విధంగా సహకరించాలంటూ నేడు మోదీని చంద్రబాబు నాయుడు కోరనున్నారు. ఇప్పటకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి అనేక ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరనున్నారు. దీంతో పాటు రైతులు ప్లాట్లుగా ఇచ్చిన భూమి పోగా ప్రభుత్వానికి భారీగా వేలాది ఎకరాలు మిగలనున్నాయి. ఈ మిగిలిపోయిన ఎకరాలను వేలం వేసినా రాజధాని నిర్మాణం కోసం చేసిన ఖర్చు వెనక్కు తిరిగి వస్తుందని చంద్రబాబు అంచనా. అందుకే తెగించి ఆయన ఈ నిర్ణయం తీసుకునట్లే కనపడుతుంది. వేగంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసిన తర్వాత తనకు ఇంకేమీ ఆశ మిగలదని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంటే ఆయన అమరావతి నిర్మాణాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థమవుతుంది. రాజధాని అమరావతి పూర్తయిన తర్వాత తనను తెగిడిన వాళ్లు కూడా ఖచ్చితంగా పొగుడ్తారని ముందుకు చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది తెలియాలంటే మరో మూడేళ్ల కాలం వెయిట్ చేయాల్సిందే.

# అధ్మాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి

**విజయవాడ, మే 3, పెన్ పవర్:**
ఏపీ దేవాదాయ శాఖను దేవుడే రక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భక్తి విశ్వాసాలను కాపాడాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధ్మాత్మికత కంటే ఆదాయంపైనే అధికారులు దృష్టి సారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సాగాల్సిన పాలనను ఇంఛార్జిలకు అప్పగించడం వెనుక మతలబు ఏమిటో తెలియాల్సి ఉంది.ఏపీ దేవాలయాల్లో వరుస ప్రమాదాల్లో భక్తులు ప్రాణాలు కోల్పవడానికి దేవాదాయ శాఖకు సరైన సారధి లేకపోవడమేననే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ఇంఛార్జిలతో దేవాదాయ శాఖను నడిపించడమే సమస్యకు మూల కారణంగా కనిపిస్తోంది.దేవుడి దర్శనాలకు వచ్చిన భక్తులు ప్రమాదాల్లో మరణిస్తున్న ఏపీ దేవాదాయ శాఖలో మాత్రం చలనం రావడం లేదు. ప్రమాదాలపై విచారణ కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం మినహా దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసే ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు.సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో భక్తులు చనిపోవడం అందరిని కలిచి వేసింది. రాష్ట్రంలోని ఏ గ్రేడ్ దేవాలయాల్లో ఒకటైన సింహాచలం దేవస్థానానికి ఇప్పటి వరకు పూర్తి స్థయి ఈవో లేరు. సింహాచలం దేవస్థానానికే కాదు ఏపీ దేవాదాయ శాఖకు కూడా పూర్తి స్థాయి కమిషనర్ లేరు.రాష్ట్రంలో అత్యంత కీలకమైన దేవస్థానాల్లో సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఒకటి. ప్రస్తుతం దేవాదాయ శాఖ కమిషనర్గా ఉన్న రామచంద్రమోహన్ కూడా గతంలో అక్కడ ఈవోగా పనిచేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి, శ్రీకాళహస్తి, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, సింహాచలం వంటి ఆలయాలకు దేవాదాయ శాఖలో సీనియర్లుగా ఉన్న అధికారులను ఈవోలుగా నియమిస్తారు.స్వతంత్ర సంస్థగా ఉన్న టీటీడీకి మాత్రమే ప్రస్తుతం ఐఏఎస్ అధికారి ఈవోగా ఉన్నారు. ఏడు ప్రధాన ఆలయాల్లో ద్వారకాతిరుమల, కనకదుర్గమ్మ ఆలయాలకు తప్ప సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలకు రెవెన్యూ అధికారులే ఈవోలుగా ఉన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలను దేవాదాయ శాఖ అధికారులు ఆదాయ వనరులుగా మార్చేసుకున్నారనే విమర్శలు ఉన్నాయి.దేవాదాయ శాఖ కమిషనర్లుగా ఐఏఎస్ అధికారుల్ని నియమిస్తే అక్రమాలు సాగవనే ఉద్దేశంతోనే వారిని నియమించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.సింహాచలంలో వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతారని తొలుత జీవో విడుదల చేశారు. ప్రధాని పర్యటన, అమరావతి రాజధానిలో కార్యక్రమాల నేపథ్యంలో చివరి నిమిషంలో ముఖ్యమంత్రి సింహాచలం పర్యటన రద్దు అయ్యింది. ఆయన స్థానంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆనం సింహాచలం చందనోత్సవానికి హాజరు కాలేదుదేవాదాయ శాఖకు కమిషనర్ నియామకం విషయంలో కొందరు చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ శాఖకు మంత్రిగా ఆనం రాంనారాయణ రెడ్డి ఉన్నా, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ మంత్రి ఓఎస్డీ దేవాదాయ శాఖలో ఇంచార్జి కమిషనర్ నియామకంలో చక్రం తిప్పారనే ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారులతో సాగాల్సిన పాలనా వ్యవహారాలు ఇంచార్జితో సాగడం వెనుక బడా నేతల స్కెచ్ ఉందనే ఆరోపణలున్నాయి.దేవాదాయ శాఖ పరిధిలో కోట్లాది రుపాయల ఆస్తులు, భూములు ఉంటాయి. వీటన్నింటి సంరక్షణ బాధ్యతలు కమిషనర్ చేతుల్లోనే ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భూములు వివాదాల్లో ఉన్నాయి. కోర్టు తీర్పులు ఉన్నా అన్యాక్రాంతమైన భూముల్ని స్వాధీనం చేసుకునే విషయంలో దేవాదాయ శాఖ చోద్యం చూస్తోంది.ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో దేవాదాయ భూముల అన్యాక్రాంతం అవుతున్న ఘటనలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ ఫిర్యాదులను పర్యవేక్షించే అధికారులు వాటిని పరిష్కరించకుండా అడ్డు పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల్ని తమ చెప్పు చేతుల్లో ఉంచుకుని చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దేవాదాయ శాఖలో ఇంచార్జిలకు బాధ్యతలు అప్పగించిన తర్వాత పలు వివాదాస్పద భూముల వ్యవహారాలు తెరపైకి వచ్చాయి. విజయవాడలో వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూములను కారుచౌకగా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అభ్యంతరం చెప్పడంతో ఆ ఫైల్ నిలిచిపోయింది. ఈ భూముల వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఉందనే ఆరోపణలు ఉన్నాయి.విజయవాడ పటమటలో ఉన్న నల్లూరి వారి సత్రంకు చెందిన ఫంక్షన్ హాల్, వెంకటేశ్వర స్వామి ఆలయాలను స్వాధీనం చేసుకోవాలని ఏపీ హైకోర్టు 2022లో ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికీ అవి అమలు కాలేదు. ఈ వ్యవహారంలో అర్చకులు మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఎలాంటి వివాదం లేదని కలెక్టర్కు నివేదిక ఇచ్చారు. ట్రస్టీలతో కుమ్మక్కై దేవాదాయ శాఖ అధికారులు ఈ నివేదిక ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అర్చకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.విజయవాడ పటమటలో ఉన్న గోవిందరాజులు ఈనాం ట్రస్టుకు చెందిన భూముల్ని లీజు దారుడు జాతీయ బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.100కోట్ల రుణం తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖకు దానపత్రం రాసిన భూముల్ని బ్యాంకులో తాకట్టు పెట్టిన వ్యవహారంపై దేవాదాయ శాఖ అధికారులు నోరు మెదకపడం లేదు. బ్యాంకు అధికారులు కూడా ఫిర్యాదు చేయకు పోవడం అనుమానాలకు తావిస్తోంది.లక్షల ఎకరాల భూములతో కోట్లాది రుపాయలు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నా వాటిని సంరక్షించడం కంటే అయినకాడికి సొమ్ము చేసుకుందామనుకునే ధోరణి దేవాదాయ శాఖ ఉద్యోగుల్లో కనిపిస్తోంది.దేవాదాయశాఖలో కమిషనర్గా ఉన్న ఎస్.సత్యనారాయణను బదిలీ చేసిన తర్వాత ఐఏఎస్ అధికారిని ఆ పోస్టులో నియమించలేదు. అదనపు కమిషనర్-2గా ఉన్న రామచంద్ర మోహన్కు ఇన్చార్జి కమిషనర్గా బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో ప్రధాన దేవాలయమైన కనకదుర్గ ఆలయానికి కూడా ఆయనే ఇన్చార్జి ఈవోగా ఉన్నారు.దేవాదాయ శాఖలో 11 ఆర్జేసీ పోస్టులున్నాయి. డైరెక్టుగా డిప్యూటీ కమిషనర్ల నియామకం చేపట్టి, అసిస్టెంట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతులు కల్పిస్తే.. తర్వాత రెండేళ్లకు వాళ్లకు ఆర్జేసీగా పదోన్నతులు లభిస్తాయి. ప్రస్తుతం దేవాదాయ శాఖలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి, త్రినాథ్రావు, చంద్రశేఖర్ ఆజాద్ మాత్రమే రెగ్యులర్ ఆర్జేసీలు.రీజినల్ జాయింట్ కమిషనర్లలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి ఈ ఏడాది, త్రినాథ్రావు, ఏడీసీ చంద్రకుమార్ వచ్చే జనవరిలో పదవీవిరమణ చేస్తారు.

# చిన్నారులకు ఆధార్ క్యాంపులు

**తిరుపతి, మే 3, పెన్ పవర్:** ఏపీలో ఆరేళ్ల లోపు చిన్నారులందరికీ ఆధార్ కార్డు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు మే నెలలో రెండు విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలను నిర్వహించనున్నారు. మొదటి విడత మే 5వ తేదీ నుంచి ప్రారంభమై 8వ తేదీ వరకు కొనసాగుతుంది. రెండవ విడత మే 12వ తేదీ నుంచి మొదలై 15వ తేదీ వరకు జరుగుతుంది. ఈ ప్రత్యేక శిబిరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంటాయి.చిన్నారులకు ఆధార్ నమోదు చేయించడం చాలా సులభమైన ప్రక్రియ. తల్లిదండ్రులు కేవలం తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని శిబిరానికి హాజరైతే సరిపోతుంది. సచివాలయ సిబ్బంది అక్కడ ఉచితంగా ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేస్తారు. ఎటువంటి అదనపు పత్రాలు లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు జనన ధ్రువీకరణ పత్రాలు పొందిన 1.07 లక్షల మంది పిల్లలకు ఇంకా ఆధార్ నమోదు పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా వీలైనంత ఎక్కువ మంది పిల్లలకు ఆధార్ అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకవేళ మీ ఆరేళ్ల లోపు పిల్లలకు ఇదివరకే ఆధార్ కార్డు ఉన్నట్లయితే ఆ విషయాన్ని సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనివల్ల డేటా కచ్చితంగా తెలుస్తోంది.
ఆధార్ కార్డు అనేది భారతదేశంలో ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రం. ఇది పిల్లలకు అనేక ప్రభుత్వ పథకాలు,సేవలను పొందడానికి అవసరం. ముఖ్యంగా పాఠశాలల్లో ప్రవేశాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి ఆధార్ తప్పనిసరి. భవిష్యత్తులో కూడా అనేక అవసరాలకు ఇది ఉపయోగపడుతుంది.

**ప్రత్యేక శిబిరాల పూర్తి షెడ్యూల్:**
మొదటి విడత: మే 5, 6, 7, 8 తేదీలు
రెండవ విడత: మే 12, 13, 14, 15 తేదీలు
ఈ తేదీల్లో మీ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయానికి మీ పిల్లల జనన ధ్రువీకరణ పత్రంతో వెళ్లి ఆధార్ నమోదు చేయించుకోవాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# హామీలు సరే.. ఆచరణ ఎప్పుడు

**హైదరాబాద్,మే 3, పెన్ పవర్:**
తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు. ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ వాటి అమలులో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది. గడువు ముగియకముందే ముందుగానే వైన్ షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా అప్పటి ఎన్నికల్లో నెగ్గడానికి ప్రణాళికలు రూపొందించింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు వేరే విధంగా తీర్పు ఇవ్వడంతో భారత రాష్ట్ర సమితికి తల బొప్పి కట్టింది. ఇక నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిల్లో కొన్ని మాత్రమే అమలులో పెట్టింది. అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి. ఇక ఇదే విషయాన్ని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ప్రస్తావిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగుతోంది. ఇది ఊహించిన పరిణామమే అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకుంది.ఇటీవల జరిగిన ప్రతి సమావేశంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారు. చివరికి ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే.. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని.. కార్మికులు సమ్మెకు దిగితే నష్టం తీవ్రంగా వాటిల్లుతుందని వాపోయారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం బాగోలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నామని రేవంత్ రెడ్డి పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగో లేనప్పుడు.. అని హామీలు ఎవరు ఇవ్వమన్నారు? ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించమని ఎవరు చెప్పారు? నాడు అవుటర్ రింగ్ రోడ్డు ను లీజుకు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిని లెక్కలతో సహా వివరించారు. మరి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయాలంటే డబ్బులు ఉండాలనే విషయం రేవంత్ రెడ్డికి తెలియదా.. అంటే అధికారం కోసం ఎన్ని హామీలైనా ఇస్తారా? చివరికి ఓట్లు వేయించుకొని ప్రజలను వెర్రివాళ్లను చేస్తారా? అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.. ప్రతి సమావేశంలోనూ బడ్జెట్ పద్మనాభం లాగా లెక్కలు వేయడం.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పడం.. పరిపాటిగా మారిపోయిందని.. రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

# దోస్త్.. నోటిఫికేషన్ రెడీ

**హైదరాబాద్, మే 3, పెన్ పవర్:** తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2025-25 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ నోటిఫికేషన్ మే 2న వెలువడింది. జూన్ 23 వరకు మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుంది. విద్యార్థులు మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇక రెండు, మూడో విడతల్లో రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. 21 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 10 నుంచి 22 వరకు వెబ్ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. విద్యార్థులకు మే 29న సీట్లను కేటాయించనున్నారు. అదేవిధంగా మే 30 నుంచి జూన్ 8 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. రెండో విడత సీట్లను జూన్ 13న కేటాయించనున్నారు. ఇక చివరి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించి.. జూన్ 13 నుంచి 19 మధ్య వెబ్ఆప్షన్లు నమోదుచేసుకోవచ్చు. వీరికి జూన్ 23న సీట్లను కేటాయించనున్నారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన తర్వాత జూన్ 30 నుంచి డిగ్రీ కాలేజీల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గత విద్యాసంవత్సరానికి సంబంధించి 'దోస్త్' ప్రవేశాల పరిధిలో రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 1054 డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాన్ దోస్త్ కాలేజీలు 63 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,86,544 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ తదితర కోర్సుల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీచేస్తారు.

**దోస్త్ 2025 షెడ్యూలు..**
మొత్తం మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నారు. డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం హానర్స్, బీఎస్డబ్ల్యూ, బీబీఏ, బీబీఎం, బీసీఏతో పాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

**మొదటి దశ ప్రవేశాలు ఇలా..**
మే 3 నుంచి 21 వరకు దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు.
రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.
విద్యార్థులకు మే 29న మొదటి విడత డిగ్రీ సీట్లను కేటాయించనున్నారు.
రెండో దశ ప్రవేశాలు ఇలా..
రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది.
రెండో విడత వెబ్ ఆప్షన్లకు మే 30 నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించనున్నారు.
విద్యార్థులకు జూన్ 13న రెండో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.
మూడో విడత ప్రవేశాలు ఇలా..
దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 13న ప్రారంభంకానుంది.
విద్యార్థులు జూన్ 19 వరకు దరఖాస్తులు సమర్పించాలి.
చివరి విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు.
విద్యార్థులకు జూన్ 23న మూడో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.
జూన్ 30 నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.

### ధోనీ ఎప్పుడూ సీఎస్‌కే విషయంలో అదే ఆలోచిస్తాడు..

# సన్నీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

- ఈ ఐపీఎల్ సీజన్‌లో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిన సీఎస్‌కే
- ధోనీ కెప్టెన్సీలోనూ వరుస ఓటములు.. ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమణ
- ఇదే ఎంఎస్‌డీకి చివరి సీజన్ అంటూ ప్రచారం
- ఈ నేపథ్యంలో క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈసారి ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే. రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా టోర్నీ మధ్యలో తప్పుకోవడంతో ధోనీ కెప్టెన్సీ చేపట్టాడు. అతని కెప్టెన్సీలో కూడా ఆ జట్టు విజయాల బాట పట్టకపోవడం గమనార్హం. వరుస ఓటములతో ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా చెన్నై నిలిచింది. ఈ క్రమంలో ఈరోజు బెంగళూరు వేదికగా తన తర్వాతి మ్యాచ్‌కు సిద్ధమైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో చిన్నస్వామి స్టేడియం వేదికగా సీఎస్‌కే తలపడనుంది. ఇక, ఎంఎస్‌డీకి ఇదే చివరి సీజన్ అని ప్రచారం జరుగుతున్న తరుణంలో క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ ఎంఎస్‌డీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీ నిర్ణయం ఎప్పుడూ కరెక్ట్‌గానే ఉంటుందని తెలిపాడు. అతడు ఎప్పుడూ తన నిర్ణయం సీఎస్‌కేకు మంచిదా కాదా అనే ఆలోచిస్తాడని, అందుకే బహుశా ఈ సీజన్ ఆడుతున్నాడని సన్నీ చెప్పుకొచ్చాడు. "ఏ ఆటగాడైనా సరే, తన స్వప్రయోజనం కంటే తాను ప్రాతినిధ్యం వహించే జట్టు లబ్ధి కోసం నిర్ణయాలు తీసుకుంటాడు. మహీ ఈ సీజన్‌లో ఆడాలని నిర్ణయించుకోవడం కూడా అందులో భాగమే. చెన్నై జట్టుకు ఏది మంచిదైతే తను అదే చేస్తాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. భవిషత్తులోనూ ఏదైనా నిర్ణయం తీసుకుంటే సీఎస్‌కేకు మంచిదా కాదా అనే ఆలోచిస్తాడు. అంతేగానీ తనకోసం ఆలోచించడు" అని గవాస్కర్ అన్నాడు.

**చెన్నై జట్టుకు సన్నీ కీలక సూచన..**

ఈ సందర్భంగా సన్నీ సీఎస్‌కేకు కీలక సూచన చేశాడు. ఈ సీజన్‌లో చెన్నై జట్టులో ఇంతకుముందులా పెద్దగా దూకుడు కనిపించలేదని అన్నాడు. ఆ జట్టు బౌలింగ్ విభాగం చాలా బలహీనంగా ఉందని తెలిపాడు. వచ్చే సీజన్‌లో బలంగా తిరిగి రావాలంటే బౌలింగ్‌పై దృష్టిసారించాలని సూచించాడు. కేవలం బ్యాటర్లపైనే ఆశలు పెట్టుకోకూడదన్నాడు. బౌలింగ్ విభాగం కూడా చాలా కీలకమని పేర్కొన్నాడు. నిలకడగా వికెట్లు పడగొట్టే బౌలర్లను తీసుకోవాలని తెలిపాడు. ఈసారి జరిగిన వేలంలో సీఎస్‌కే బౌలర్లను ఎంచుకోవడంలో ఇతర జట్లతో పోలిస్తే వెనుకబడిందన్నాడు. వచ్చే సీజన్ ముందు మినీ వేలం ఉందంటున్నారు కనుక బౌలింగ్ విభాగాన్ని చెన్నై బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెడితే బాగుటుందని గవాస్కర్ సూచించాడు.

## కోహ్లీ కంటే గిల్ తక్కువేమి కాదు.. ఆ విషయంలో ఇద్దరూ సేమ్: భారత మాజీ క్రికెటర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18లో అద్భుత ఫామ్?లో ఉన్న గుజరాత్ కెప్టెన్, యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్?పై భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసలు కురిపించారు. శుభమన్ గిల్?ను ఏకంగా టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో పోల్చాడు. ఐపీఎల్ 18లో భాగంగా శుక్రవారం (మే 2) గుజరాత్, హైదరాబాద్ తలపడ్డాయి. బ్యాటింగ్, బౌలింగ్?లో విభాగాల్లో అదరగొట్టి సన్ రైజర్స్ హైదరాబాద్?ను చిత్తు చేసింది జీటీ. ఈ మ్యాచులో శుభమన్ గిల్ హాఫ్ సెంచరీతో కెప్టెన్ ఇన్నింగ్ ఆడాడు. ఈ సీజన్‌లో గిల్‌కు ఇది ఐదో అర్థ సెంచరీ. ఈ నేపథ్యంలో గిల్?ను జడేజా ఆకానికెత్తారు. "నిలకడగా రాణించడంలో గిల్ కూడా కోహ్లీ మాదిరే. పరిస్థితులను అర్థం చేసుకుని దానికి తగ్గట్లుగా ఆడటంలో కోహ్లీ దిట్ట. గిల్ కూడా సేమ్ కోహ్లీ లాగే.. పరిస్థితులను అంచనా వేసి ఆడుతాడు. నిలకడ విషయంలో కోహ్లీ కంటే గిల్ తక్కువేమి కాదు. బ్యాటింగ్?లో కోహ్లీ, గిల్ ఇద్దరూ అనవసరమైన రిస్క్‌లు తీసుకోరు. బౌలర్ తప్పు చేసే వరకు వేచి చూస్తారు. ఖచ్చితంగా అవసరమైతే తప్ప అనవసర షాట్లకు వెళ్లరు. కోహ్లీ, గిల్ తమ వికెట్‌ను అంత ఈజీగా సమర్పించుకోరు" అని అన్నారు జడేజా. గిల్ స్కిల్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. ఎస్ఆర్‌హెచ్‌పై ఆఫ్ సైడ్ అతడు కొట్టిన కవర్ డ్రైవ్‌ల ఇందుకు నిదర్శనమన్నారు. ఇక, ఈ సీజన్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా అద్భుతంగా రాణిస్తున్నుడు. ఈ సీజన్?లో గిల్ 10 మ్యాచ్‌ల్లో 465 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో నిలవగా.. గుజరాత్ జట్టును పదింట్లో ఏడు మ్యాచుల్లో గెలిపించి పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలబెట్టాడు. లీగ్ స్టేజ్?లో ఇంకా నాలుగు మ్యాచులు ఆడాల్సి ఉండగా.. ఇందులో ఒక విజయం సాధిస్తే జీటీ ప్లే ఆఫ్స్?కు చేరుకుంటుంది. ప్రస్తుతం జీటీ ఉన్న ఫామ్ ను బట్టి చూస్తే ఇది పెద్ద కష్టమేమి కాదనిపిస్తోంది.

# అంపైర్ మీదున్న కోపంతో అభిషేక్‌ను తన్నడమేంటి గిల్ ప్రవర్తనపై నెటిజన్ల అసంతృప్తి..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఎప్పుడూ సైలెంట్ గా.. బాల్ పైన మాత్రమే వైలెన్స్ చూపించే శు బ్?మన్ గిల్.. శుక్రవారం (మే 2) హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో అసహనం కోల్పోవడం ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురి చేసింది. ఒకానొక సందర్భంలో అసంతృప్తికి గురి చేసిందనే చెప్పాలి. వరుసగా హాఫ్ సెంచరీలు చేస్తూ ఫుల్ ఫామ్ లో ఉన్న ఈ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్.. సన్ రైజర్స్ మ్యాచ్ లో సహనం కోల్పోయి చేసిన హడావిడి చర్చనీయాంశం అయ్యింది. తొలి ఇన్నింగ్స్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన గిల్.. 38 బాల్స్ లో 76 రన్స్ చేశాడు. అదే సమయంలో అభిషేక్ 41 బాల్స్ లో 74 రన్స్ చేసి %ూ=౧% టీమ్ లో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇద్దరూ పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారే కావడంతో వీరిమధ్య కాస్త సాన్నిహిత్యం ఎక్కువే ఉంటుంది. కానీ.. గిల్ ప్రవర్తించిన తీరు మాత్రం విమర్శలకు దారి తీరిసింనే చెప్పాలి. సెకండ్ ఇన్నింగ్స్ లో అభిషేక్ ఫిజియోథెరపీ చేయించుకుంటుండగా గిల్ కాలితో తన్నడం వివాదాస్పదం అయ్యింది. ఈ ఇన్సిడెంట్ 14వ ఓవర్లో జరిగింది. ప్రసిధ్ కృష్ణ వేసిన బాల్ కనెక్ట్ కాకపోవడంతో అభిషేక్ శర్మ ప్యాడ్లకు తగలడంతో ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో గుజరాత్ కెప్టెన్ రివ్యూ తీసుకున్నాడు. రివ్యూలో ఆన్ ఫీల్డ్ అంపైర్లు నాటౌట్ గా ప్రకటించారు. దీంతో అంపైర్ పై గిల్ తీవ్ర వాగ్వాదానికిదిగాడు. అభిషేక్ శర్మ కలగజేసుకుని సముదాయించడంతో కూల్ అయి వెళ్లిపోయాడు. బాల్ ప్యాడ్స్ కు తగలటంతో అభిషేక్ ఫిజియో చేయించుకునేందుకు గ్రౌండ్ లో అలా కూర్చుండిపోతాడు. ఫిజియో చేస్తుండగా గిల్ వచ్చి.. "టైమ్ వేస్ట్ ఎందుకు చేస్తున్నావ్ రా.." అన్నట్లుగా తన్ని వెళ్తాడు. అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో వాదించి.. చివరికి తన అసహనాన్ని అభిషేక్ పై చూపించడమేంటని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందకు ముందు తను ఔటైన విధానంపై కూడా గిల్ అసంతృప్తి వ్యక్తం చేయడం చర్చనీయాంశం అయ్యింది. ఔట్ ఫీల్డ్ లో ఉన్న అంపైర్ తో తన ఔట్ పై వివాదానికి దిగాడు గిల్. ఒకే మ్యాచ్ లో ఇలా పదే పదే టెంపర్ కోల్పవడంపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ ప్రవర్తన సరైంది కాదని.. గిల్ పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

# వామ్మో.. ప్రభాస్‌తో మల్టీస్టారర్ అంటున్నారే..



టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. పాన్-ఇండియా స్టార్ ప్రభాస్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి ఓ భారీ మల్టీస్టారర్ సినిమా కోసం చర్చలు జరుపుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు స్టార్ హీరోలు ఒకే తెరపై కనిపిస్తే బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రచ్చ జరుగుతుందో అని అభిమానులు ఊహించుకుంటున్నారు. ఈ సినిమాను ఓ ప్రముఖ దర్శకుడు తెరకెక్కించే అవకాశం ఉందని, అది 'పుష్ప' ఫేమ్ సుకుమార్ కావొచ్చని టాక్ నడుస్తోంది. కానీ, ఈ వార్తల్లో నిజం ఎంత ఉందో ఇంకా స్పష్టత రాలేదు. ప్రభాస్, ఎన్టీఆర్ ఇద్దరూ టాలీవుడ్‌లో భారీ ఫ్యాన్ బేస్ ఉన్న స్టార్స్. 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' లాంటి సినిమాలతో ప్రభాస్ పాన్-ఇండియా స్థాయిలో సత్తా చాటాడు. అటు ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్', 'దేవర' సినిమాలతో గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్నాడు. ఇలాంటి ఇద్దరు స్టార్స్ ఒకే సినిమాలో కలిస్తే అది టాలీవుడ్‌కు ఓ భారీ ఈవెంట్ అవుతుందనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్ కావడంతో అభిమానులు ఇప్పటి నుంచే ఎగ్జైట్‌మెంట్‌లో మునిగిపోతున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈ మల్టీస్టారర్ సినిమా ఓ ఫ్యూచరిస్టిక్ యాక్షన్ థ్రిల్లర్ కావొచ్చని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ ఓ రెబెల్ లీడర్‌గా, ఎన్టీఆర్ ఓ సైబర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా కనిపించే అవకాశం ఉందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు హీరోలు మొదట ఒకరికొకరు ఎదురుగా నిలిచి, ఆ తర్వాత ఓ పెద్ద విలన్‌ను ఎదుర్కోవడానికి కలిసే కథ అని చెప్పుకుంటున్నారు. ఈ సినిమాకు హీరోయిన్‌గా ఓ బాలీవుడ్ స్టార్ యాక్ట్రెస్‌ను తీసుకునే ప్లాన్ ఉందని కూడా అంటున్నారు. అయితే, ఈ వార్తలు నిజమా లేక కేవలం అభిమానుల ఊహాగానాలా అన్నది స్పష్టం కావాల్సి ఉంది. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్ కూడా 'దేవర 2', 'వార్ 2', ప్రశాంత్ నీల్‌తో 'డ్రాగన్' సినిమాలతో షెడ్యూల్ ఫుల్‌గా ఉన్నాడు. ఇలాంటి సమయంలో వీరిద్దరూ కలిసి మల్టీస్టారర్ చేస్తారన్న వార్తలు నిజంగా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఇండస్ట్రీ వర్గాలు మాత్రం ఈ ప్రాజెక్ట్ గురించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉందని చెబుతున్నాయి. సుకుమార్ పేరు కూడా వినిపిస్తున్నా, ఆయన ప్రస్తుతం రామ్ చరణ్‌తో ఓ సినిమా, ఆ తర్వాత 'పుష్ప 3' ప్లాన్‌లో ఉన్నట్లు సమాచారం. ఇక ఈ మల్టీస్టారర్ రూమర్స్ ఇంకా ఎన్ని రోజులు వైరల్ అవుతాయో చూడాలి.



కయదు లోహార్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలో ఆశ్చర్యపరిచింది



ఆశు రెడ్డి స్లేయింగ్ స్టైల్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com